ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -08 పేజీలు - 08 వెల - 06/-
ఆదివారం 20 ఏప్రిల్ 2025

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల



## నేటి నుంచి మే 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు
## జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ విధానంలో పరీక్షలు



అమరావతి, ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)
ఆంధ్రప్రదేశ్లో లక్షలాదిమంది అభ్యర్థులు ఎదురుచూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ ఎట్టకేలకు రానే వచ్చింది. శనివారం రాత్రి పాఠశాల విద్యా శాఖ నోటిఫికేషన్ ను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్ ప్రకటించింది. ఉపాధ్యాయ అభ్యర్థులు ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ 6 నుంచి జులై 6వ తేదీ వరకు కంప్యూటర్ విధానంలో ఆన్లైన్ పరీక్ష నిర్వహించ నున్నట్లు ప్రకటించారు. మెగా డీఎస్సీకి సంబంధించినపూర్తి సమాచారం, జీవో వివరాలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, సిలబస్, పరీక్ష షెడ్యూల్, నోటిఫికేషన్ తదితర వివరాలు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి పాఠశాల విద్యాశాఖ వెబ్సైట్ నందు అందుబాటులో ఉంటాయని విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు. అన్ని పరీక్షలు నిర్వహించన తర్వాత తుది కీ విడుదల, అభ్యంతరాలు స్వీకరణ వంటి ప్రక్రియ చేపట్టనున్నారు. జులై 28, 29 తేదీల్లో మెరిట్ జాబితా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

# 8 గంటల పాటు
## మిథున్ రెడ్డిని ప్రశ్నించిన సిట్ అధికారులు

ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు
విచారణ ముమ్మరం చేసిన సిట్
మిథున్ రెడ్డిని పలు కోణాల్లో ప్రశ్నించిన సిట్



అమరావతి, ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)
ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది. ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది.
ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం. విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్మెంట్ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.




## ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా 3 శాతం
2నుంచి 3 శాతానికి పెంచినట్లు మంత్రి వెల్లడి

# తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగాల కోసమే జపాన్ పర్యటన

"తెలంగాణ రైజింగ్" బృందం జపాన్‌కు చెందిన రెండు ప్రముఖ సంస్థలతో విజయవంతమైన చర్చలు
జపాన్ తెలుగు సమాఖ్య ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ జపాన్‌కు చెందిన టెర్న్ గ్రూప్ రాజ్ గ్రూప్ లతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోమిగతాది 2లో...

# మరోమారు హైడ్రా దూకుడు
ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత
-మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు




# జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్
కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు
గుంటూరు రేంజ్ అధికారులతో హోంమంత్రి



గుంటూరు,ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)
కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాని కూడా అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమరావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాంతంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలభై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు.. ఇక, సైబర్ క్రైమ్ ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడించారు. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత చూడాల్సిన అవసరం ఉంది. మిగతాది 2లో...

# రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు
రాష్ట్ర వైద్య ఆరోగ్యం, శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




# బంగ్లాదేశ్‌లో హిందూ నేత హత్య తీవ్రంగా స్పందించిన భారత్

దివాజ్‌పుర్‌కు చెందిన భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య
ఈ హత్య తమను ఎంతగానో కలిచివేసిందన్న భారత్
మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉందన్న భారత్




# విశాఖ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం
ఓటింగ్‌లో పాల్గొన్న 74మంది కూటమి సభ్యులు
- ఎన్నికను బహిష్కరించిన వైకాపా
-మేయర్ రేసులో పీలా శ్రీనివాస్



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
ఆదివారం 20 ఏప్రిల్ 2025

# తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగాల కోసమే జపాన్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు ఈ ఒప్పందాల ద్వారా, రాబోయే 1%-%2 సంవత్సరాల్లో జపాన్‌లోని వివిధ రంగాల్లో 500 ఉద్యోగ అవకాశాలు తెలంగాణ యువతకు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో ఆరోగ్య సంరక్షణ రంగంలో 200, ఇంజనీరింగ్ (ఆటోమోటివ్, మెకానికల్, ఐటీ) రంగంలో 100, ఆతిథ్య రంగంలో 100, నిర్మాణ రంగం (సివిల్, భవన నిర్మాణం, పరికరాల నిర్వహణ)లో 100 ఉద్యోగాలు ఉన్నాయి.



టోక్యో కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే TERN గ్రూప్, జపాన్‌లో సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్ మరియు నియామకాల్లో ప్రసిద్ధి చెందిన సంస్థ. అలాగే, రాజ్ గ్రూప్, జపాన్‌లోని ప్రముఖ నర్సింగ్ కేర్ సంస్థ సుకూయి కార్పొరేషన్‌తో కలిసి, సంరక్షకుల (కేర్ టేకర్స్) శిక్షణ మరియు నియామకాలలో TOMCOMతో ఇప్పటికే సహకరిస్తోంది. తాజా ఒప్పందంతో రాష్ట్ర ప్రభుత్వం యువతకు నైపుణ్య శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను అందించే లక్ష్యాన్ని ఈ ఒప్పందాలు స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. అనంతరం జపాన్ తెలుగు సమాఖ్య ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు, తెలంగాణ కు పరిశ్రమలు రావాలి తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అని ఆయన అన్నారు రాష్ట్రము అభివృద్ధి సాధించడానికి ప్రవాసులు ఎవరికి చేతనైనంత వారు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు న్యూయార్క్‌లో హడ్సన్ రివర్ ఫ్రంట్, లండన్‌లో థేమ్స్, సియోల్ నగరంలో రివర్ ఫ్రంట్లతో పాటు టోక్యో నగరంలో వాటర్ ఫ్రంట్లను పరిశీలించామని, ఇదే కోవలో హైదరాబాద్ నగర అభివృద్ధికి మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టామని ఆయన చెప్పారు. కాలుష్యం కారణంగా ఢిల్లీ నగరం స్తంభించిపోయే పరిస్థితులను గమనిస్తున్నాం, ఇలాంటి పరిస్థితుల నుంచి గుణపాఠం నేర్చుకోవలసిన. అవసరం ఉందని ఆయన అన్నారు మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల వంటి ప్రాజెక్టులు తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పారు. ఐటీ, ఫార్మా వంటి రంగాల్లో సాధించాల్సినంత ప్రగతి సాధించామని, ఇతర రంగాల్లో అభివృద్ధి సాధించాలని చెప్పారు.ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ అభివృద్ధి సాధించడంలో అందరి సహకారం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జపాన్ తెలుగు సమాఖ్య ప్రతినిధులు, టోక్యో నగరంలో స్థిరపడిన ప్రవాస తెలుగు వారు పాల్గొన్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

## ఏపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత -మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్) హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న



సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

## ఓటింగ్‌లో పాల్గొన్న 74మంది కూటమి సభ్యులు - ఎన్నికను బహిష్కరించిన వైకాపా -మేయర్ రేసులో పీలా శ్రీనివాస్

విశాఖపట్నం, ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్) విశాఖ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయవంతమైంది. సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరుకావడంతో అవిశ్వాసం నెగ్గింది. శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ప్రారంభమవగా.. హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. ఓటింగ్‌లో 74 మంది సభ్యుల బలంతో కూటమి విజయం సాధించింది. అయితే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ బహిష్కరించింది. వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకున్నాయి. అయితే ముందున్న 74 మెజార్టీలో ఆఖరి నిమిషంలో ఒకరు జారుకోవడంతో కూటమి నేతల్లో ఆందోళన చోటు చేసుకుంది. కానీ ఆఖరి నిమిషంలో మాజీ మంత్రి కూతురు ప్రియాంక చేరికతో విజయం సొంతమైంది. 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యుల ఓటింగ్‌తో కూటమి విజయం సాధించింది. ఇక కూటమి నుంచి మేయర్ అభ్యర్థి రేసులో పిలా శ్రీనివాస్ ఉన్నారు. ఎలాగైనా మేయర్ పీఠం దక్కించుకోవాలన్న కూటమి నేతల ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి. 74 సభ్యుల కూటమి బలంతో మేయర్‌పై అవిశ్వాసం నెగ్గారు. నాలుగేళ్ల క్రితం జీవీఎంసీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 98 వార్డులకు గాను వైసీపీ 58 వార్డులను గెలుచుకుంది. దీంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఇండిపెండెంట్‌లుగా గెలిచిన నలుగురు, టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైసీపీలో చేరారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ కార్పొరేటర్లలో చాలా మంది టీడీపీ, జనసేన గూటికి చేరిపోయారు. 19 మంది కార్పొరేటర్లు టీడీపీలో, 9 మంది జనసేనలోకి వెళ్లారు. అలాగే ఇండిపెండెంట్‌లు కూడా టీడీపీ, జనసేన పార్టీలోకి చేరిపోయారు. ఈ క్రమంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తూ 58 మంది కార్పొరేటర్ల సంతకాలు చేసి గత నెల 21న జీవీఎంసీ ఇన్‌చార్జ్, కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. సంతకాల ధృవీకరణ కూడా జరిగిపోయింది. దీంతోశనివారం అవిశ్వాస తీర్మానంపై కోసం ప్రత్యేకంగా కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. అయితే అవిశ్వాసం నెగ్గాలంటే 74 మంది సభ్యుల మద్దతు అవసరం. ఆ దిశగా వైసీపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లను తమ వైపుకు లాక్కునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా వారికి భారీగా నజరానాలు కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది. మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు అంతా కూడా మలేషియాలోనే ఉన్నారు. అవిశ్వాసం వీగిపోయేలా చేసేందుకు వైసీపీ ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రత్యేక సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో మేయర్‌పై పెట్టి అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. గ్రేటర్ విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి.. ఇప్పుడు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎవరు..? డిప్యూటీ- మేయర్ ఎవరు అనేదానిపై దృష్టిసారించింది.. మేయర్, డిప్యూటీ- మేయర్ పై టీడీపీ, జనసేన మధ్య చర్చలు సాగుతున్నాయి.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం.. 96వ వార్డు టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించే ఛాన్స్ ఉంది.. ఇక, డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు లభించే అవకాశం ఉడగా.. డిప్యూటీ- మేయర్ జియ్యానీ శ్రీధర్ పై ఇచ్చిన అవిశ్వాసంపై ఈనెల 26వ తేదీన ఓటింగ్ జరగబోతోంది.. మేయర్, డిప్యూటీ- మేయర్ పదవులు ఖాళీ అయిన తర్వాత ఎన్నికల సంఘానికి.. కొత్త మేయర్, డిప్యూటీ- మేయర్‌పేర్లను పంపించనుంది ప్రభుత్వం.. ఈ పక్రియ పూర్తయ్యే సరికి గరిష్టంగా నెల రోజులు పట్టే అవకాశం ఉందంటున్నారు.. మరోవైపు.. అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపిన కార్పొరేటర్లకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు... జీవీఎంసీ మేయర్ పీఠాన్ని సీఎం చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చాం.. సంవత్సరకాలం ఉండగా విశ్వాసం ఎందుకు పెట్టారని కొందరు అన్నారు. విశాఖ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అవిశ్వాస తీర్మానానికి వెళ్లామని తెలిపారు.. అవిశ్వాస తీర్మానం విజయానికి జిల్లా ప్రభుత్వ ప్రతినిధులు ఎంతో కృషి చేశారు. అందరం సమిష్టిగా జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

-------------

# బిసిల వెన్నువిరిచన చంద్రబాబు

## వైకాపా బిసి విభాగం సదస్సులో సజ్జల

అమరావతి, ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిసిల వెన్ను విరిచిన ఘనుడని, జగన్ హయాంలోనే వారికి న్యాయం జరిగిందని వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బిసి విభాగ సమావేశం శనివారం జరిగింది. మహాత్మా జ్యోతిభాపూలే, మాజీ సిఎం వైఎస్ఆర్ విగ్రహాలకు నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతపురంలో హత్యకు గురైన కురుబ లింగమయ్యకు సంతాపం ప్రకటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సజ్జల మాట్లాడుతూ.. సామాజికంగా జగన్ బిసిలకు వెన్నుదన్నుగా నిలిచారని పేర్కొన్నారు. కూటమి పార్టీలు మాత్రం వారి ఆత్మ గౌరవాన్ని కాలరాస్తున్నాయని తెలిపారు. కూటమి దౌర్భాగ్య పాలనపై బిసిలు తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులు నియంతృత్వ విధానాలతో ఆర్గనైజ్డ్ నేరాలు చేస్తున్నారని, వాటిని అడ్డుకోవాలని తెలిపారు. బిసి మేయర్‌ను పదవి నుండి తప్పించారని పేర్కొన్నారు. బలం లేకపోయినా ప్రలోభాలకు గురిచేస్తున్నారని, బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ.. కూటమి పాలనలో అణగారిన వర్గాలపై అరాచకాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ.. బిసిలను గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగా చూస్తే.. జగన్ వెన్నెముకలా భావించారని తెలిపారు. బిసిసెల్ వర్కింగు ప్రెసిడెంట్ నౌడు వెంకటరమణ మాట్లాడుతూ.. కూటమి పార్టీలకు బిసిల సత్తా ఏమిటో చూపించాలని తెలిపారు. మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. పూలే ఆశయాలను జగన్ కొనసాగించారని తెలిపారు. మాజీ మంత్రి



కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కూటమి మోసాలను బయటపెట్టాలని కోరారు. మాజీ డిప్యూటీ- సిఎం ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. జగన్ పాలనలో బిసిలు ఆత్మగౌరవంతో బతికారని, నేడు భయంతో బతుకుతున్నారని విమర్శించారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు లేళ్ల అప్పిరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా 3 శాతం

## 2నుంచి 3 శాతానికి పెంచినట్లు మంత్రి వెల్లడి

అమరావతి, ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)
ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారుల అభివృద్ధికి నిస్వార్థంగా పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫార్మ్డ్ సర్వీసుల్లో పోటీ పరీక్షలకు నేరుగా నియామక అవకాశాలు లభించనున్నట్లు- వెల్లడించారు. మొత్తం 65 క్రీడా విభాగాలు ఈ ప్రత్యక్ష నియామకాల్లో భాగస్వామ్యం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తున్నాయని అన్నారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తే తమ ధ్యేయమని, క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు. క్రీడల అభివృద్ధికి ఆంధప్రదేశ్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచుతూ చంద్రబాబు సర్కార్ జీవో జారీ చేయడం శుభపరిణామం అని చెప్పుకొచ్చారు. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. జీవో జారీ చేయడంపై క్రీడాకారులంతా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రవినాయుడు పేర్కొన్నారు. క్రీడాకారుల తరుపున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు- శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. కాగా, ఉద్యోగ్యాల్లో స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు సర్కార్ గతేడాది నిర్ణయిం తీసుకున్నారు.

# జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని హోం మంత్రి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు- ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీరప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచేస్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి... వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అక్కడ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చీపురు పట్టారు. పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు.

# ఈ నెల 25న ఖగోళంలో ఆవిష్కృతం కానున్న మహాద్భుతం

అమరావతి, ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)
ఈ నెల 25న గగనతలంలో ఓ అందమైన, మహా అద్భుతం ఆవిష్కృతం కానుంది. సౌరకుటుంబంలోని రెండు గ్రహాలు, నెలవంక (చంద్రుడు) సమీపంలోకి రానుండటంతో గగనతలంలో 'స్మైలీ ఫేస్' ఏర్పడనుంది. ఈ మేరకు సైన్స్ వెబ్‌సైట్ 'లైవ్‌సైన్స్' వెల్లడించింది. ఏప్రిల్ 25న తెల్లవారుజాముకు ముందు శుక్రుడు, శని... చందమామ (నెలవంక)కు అతి సమీపంలోకి రానున్నాయి. ఒక దగ్గరే కనిపించనున్న ఆ మూడు... 'స్మైలీ ఫేస్' ఆకృతిని ప్రతిబింబించనున్నాయి. సూర్యోదయానికి ముందు అతి తక్కువ సమయం మాత్రమే కనిపించనున్న ఈ అద్భుత దృశ్యాన్ని ప్రపంచంలో ఎక్కడినుంచైనా వీక్షించేందుకు అవకాశం ఉంది. రెండు గ్రహాలు నయనాలుగా, నెలవంక చిరునవ్వుతో ఉన్న పెదాలుగా కనిపించనుంది. ఈ వివరాలను అమెరికా అంతరిక్ష సంస్థ నాసా సోలార్ సిస్టమ్ అంబాసిడర్ బ్రెండా కల్‌బర్ట్సన్ వెల్లడించారు. శుక్రుడు, శని ప్రకాశవంతంగా ఉండడంతో వాటిని మామూలుగా వీక్షించవచ్చు. అయితే, స్మైల్ ఇమేజ్‌ను చూసేందుకు మాత్రం స్టార్‌గేజింగ్ బైనాక్యులర్, టెలిస్కోప్ అవసరం కానున్నాయి.



# బంగ్లాదేశ్‌లో హిందూ నేత హత్య తీవ్రంగా స్పందించిన భారత్

బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు భబేష్ చంద్ర రాయ్ హత్యకు గురయ్యారు. దుండగులు ఆయనను కిడ్నాప్ చేసి, హత్య చేశారు. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య తమ దృష్టికి వచ్చిందని, ఇది తమను ఎంతగానో కలిచివేసిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.
తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందూ మైనార్టీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది మరొక ఘటన అని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్ష లేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివక్ష లేకుండా మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.భబేష్ చంద్ర రాయ్ ఉత్తర బంగ్లాదేశ్‌లోని దివాజ్‌పుర్‌కు చెందిన హిందూ మైనార్టీ నేత. గురువారం సాయంత్రం ఆయనకు ఫోన్ కాల్ రాగా, తాను ఇంట్లోనే ఉన్నట్లు చెప్పారు. ఆ తర్వాత నలుగురు వ్యక్తులు ఇంటికి వచ్చి ఆయనను బలవంతంగా లాక్కెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, నరబరి గ్రామంలో తీవ్ర గాయాలతో కనిపించారు. ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించనట్లు వైద్యులు ధృవీకరించారు.

# అవిశ్వాసం గెలిచినా..విశ్వాసం కోల్పోయారు

## మేయర్ పీఠంతో భూములు కాజేసే యత్నం

## మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు

విశాఖపట్టణం, ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్) గ్రేటర్ విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి దక్కించుకున్నా ప్రజల మనసుల్లో మాత్రం కూటమి ఓడిందని మాజీమంత్రి వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ అన్నారు. మేయర్ పీఠాన్ని అడ్డం పెట్టుకుని అప్పనంగా భూములు దోచుకునే కార్యక్రమంలో కూటమి నేతలు ఉన్నారని విమర్శించారు. వైసీపీ మేయర్‌పై అవిశ్వాస పరీక్షలో ఓటమిపాలయ్యారు.. అయితే, మేయర్ మీద అవిశ్వాసం గెలిచారు.. కానీ, విశాఖ ప్రజల మనసుల్లో విశ్వాసం కోల్పోయారు అంటూ వ్యాఖ్యానించారు. విశాఖ మేయర్ ఎన్నికల్లో పరిణామాలపై ఆయన స్పందిస్తూ.. బలం లేకుండా అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారని.. ధర్మం, న్యాయం గురించి మాట్లాడే హక్కు కూటమి నాయకులకు లేదని దుయ్యబట్టారు.. అయితే విప్ ఉల్లంఘించిన వారి పదవులు పోవడం ఖాయం అన్నారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళకు మా నాయకుడు జగన్.. మేయర్ పదవి ఇచ్చారు.. కానీ, ప్రత్యేక విమానాలు ఏర్పాటు- చేస్తామని ప్రలోభ పెట్టారని మండిపడ్డారు. ఇక, 99 పైసలకే విశాఖ భూములను ఇష్టానుసారంగా కట్టబడుతున్నారు.

# హజ్ -2025 ఏర్పాట్లపై తెలుగు రాష్ట్రాల సమన్వయ సమావేశం

## ఏపీ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలంగాణ సలహాదారుడు షబ్బీర్ అలీ సమీక్ష

**తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రతినిధులు హాజరు**

**హజ్ యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

**ప్రభుత్వ ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు**




**అమరావతి ఏప్రిల్ 19( రిపబ్లిక్ న్యూస్) :**
హజ్–2025 యాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల సమన్వయ కమిటీ సమావేశం శనివారం హైదరాబాదులో జరిగింది. తెలంగాణ సచివాలయంలో ఏపీ న్యాయ, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అధ్యక్షతన హజ్ ఏర్పాట్లపై సమీక్షించారు. హైదరాబాదు ఎంబార్కేషన్ సెంటర్ నుంచి హజ్ కు ఏపీ నుంచి యాత్రికుల ప్రయాణం ఈనెల 29వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వసతి ఏర్పాట్లపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక పర్యవేక్షణ కు కార్యాచరణ చేపట్టారు.ఏపీ హజ్ యాత్రికులకు ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద అన్ని వసతుల ఏర్పాట్లపై దృష్టి సారించాలనే ఆదేశాలతో మైనార్టీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా ఏపీ, తెలంగాణ మైనారిటీ సంక్షేమ మంత్రిత్వ శాఖలు సమన్వయంతో యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకునేందుకు ముందుగా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించినట్లు ఏపీ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

### హజ్ యాత్ర విజయవంతం కోసం పకడ్బందీగా ఏర్పాట్లు

2025 హజ్ యాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సమన్వయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ మైనారిటీ వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ నేతృత్వంలో ఏపీ మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సి.హెచ్. శ్రీధర్, తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా, ఏపీ హజ్ కమిటీ సభ్యుడు షేక్ హసన్ బాషా, తెలంగాణ హజ్ కమిటీ కార్యనిర్వాహక అధికారి సాజిద్ హుస్సేన్, ఏపీ హజ్ కమిటీ కార్యనిర్వాహక అధికారి ఎస్.ఎం.డి. గౌస్ పీర్, ప్రత్యేక అధికారి కె. యాకూబ్ బాషా తదితర రెండు రాష్ట్రాల సంబంధిత అధికారులు పాల్గొని ఏర్పాట్లపై కీలకమైన నిర్ణయాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేశారు. హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఉపయోగించే ఆంధ్రప్రదేశ్ యాత్రికుల కోసం అవసరమైన ఏర్పాట్లపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. నోడల్ అధికారులను నియమించడం, స్పష్టమైన పికప్, డ్రాప్–ఆఫ్ పాయింట్లను ఏర్పాటు చేయడం, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులైన యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సహాయ సేవల ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని నిర్ణయించారు. ఎంబార్కేషన్ కేంద్రం సమీపంలో ఆంధ్రప్రదేశ్ యాత్రికులకు భద్రమైన, పరిశుభ్రమైన వసతి ఏర్పాట్లును తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీతో సమన్వయం ద్వారా తగిన ప్రాంగణాలను కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నారు. పురుషులు, మహిళల కోసం వేర్వేరు వసతి కేంద్రాలు, నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజన వసతి, శుద్ధజల తాగునీటి సదుపాయాలు, సేవలందించే సంస్థలను ఎంపిక చేయడం, వాటిపై పర్యవేక్షణ విధానం అమలు చేయడం, విమానాశ్రయ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అంశాలుపై రెండు తెలుగు రాష్ట్రాల పర్యవేక్షణ బృందాలు సమన్వయంతో పని చేయాలని నిర్ణయించారు. చెక్–ఇన్, బోర్డింగ్ ప్రక్రియలను సులభతరం చేయడం, సహాయ కేంద్రాలు, క్షేత్రస్థాయిలో సహాయక సిబ్బంది నియామకం, విమానాల రాకపోకల వివరాలు, లగేజి నిబంధనలపై ఎప్పటికప్పుడు హజ్ యాత్రికులకు సమాచారం అందించడం, డాక్యుమెంట్ల ధృవీకరణ, తక్షణ సమస్యల పరిష్కారానికి సహాయ కేంద్రాల ఏర్పాటు, వసతి కేంద్రాలు, విమానాశ్రయాల్లో భద్రతా సిబ్బంది నియామకం, గుర్తింపు ధృవీకరణ, రద్దీ నివారణ చర్యలు, రోజువారీ సమీక్షలు, ఫిర్యాదు కౌంటర్ల ఏర్పాటు వంటి అంశాలు పై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో జరిగిన 2022 హజ్ యాత్ర సందర్భంగా ఎదురైన సమస్యలను పునఃసమీక్షించి, ఈసారి మరింత సమర్థవంతమైన సమన్వయంతో సేవలు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేసారు. ఏపీ నుంచి 1630 మంది హజ్ యాత్రకు ఈ ఏడాది వివిధ దశల్లో హైదరాబాద్, బెంగళూరు ఏంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరుతున్నారని వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టి వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు, యాత్రికులు అందరూ వినియోగించుకోవాలని ఏపీ న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.





# పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది.



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి.. (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 19)**
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో స్వచ్ఛ్ ఆంధ్ర– స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం చేపట్టిన పోలీసులు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర– స్వచ్ఛ్ దివస్" కార్యక్రమం నిర్వహించారు.ఈరోజు జిల్లాలోని సర్కిల్ పోలీస్ స్టేషనులు , పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛ్ ఆంధ్ర– స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు .పోలీసు స్టేషన్ లోపల , ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులకు, సిబ్బంది కి సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి ఆశీర్వాదంతోనే ఎం.పీగా గెలుపొందా

## జిల్లా ప్రజల సహకారం , ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలి....

### ఎం.పి బస్తిపాటి నాగరాజు









**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19 రిపబ్లిక్ న్యూస్**
అన్ని కుల మతాల ఆశీర్వదించడంతోనే తాను ఎం.పీ గా గెలుపొందానని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. ఈస్టర్ పండుగను పురస్కరించుకుని ఎవాంజెలికల్ సపోర్టింగ్ టీం మరియు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నానని, జిల్లా ప్రజల సహకారం, ఆశీర్వాదం ఎల్లప్పుడు తనపై ఉండాలని కోరారు.. ఇక యువత ఆధ్యాత్మిక మార్గంలో నడవాలన్న ఎం.పి , జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అందరూ యేసు ప్రభును ప్రార్థించాలని సూచించారు... ఈ కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, ఎవాంజెలికల్ సపోర్టింగ్ కమిటీ ఛైర్మన్ సజీవ రాజు, కన్వీనర్ సుధీర్, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు, మరియు వివిధ చర్చీల పాస్టర్లు పాల్గొన్నారు.

# ప్రైవేటు భాగస్వామ్యం అంటూ వైద్య కళాశాలల్ని అమ్మి వేయడం ఆపాలి

## ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19(రిపబ్లిక్ న్యూస్)**
ప్రవేట్ భాగస్వామ్యం పేరుతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు , ప్రభుత్వ హాస్పిటల్లో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని ఆలోచన విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్లి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు చంటి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న పాల్గొన్నారు శ్రీనివాసులు, సోమన్న మాట్లాడుతూ
రాష్ట్రంలో అందరికీ వైద్య విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించడానికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ గత ప్రభుత్వం కోరిక మేరకు 17 మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగ సంస్థలో నడపడానికి అవకాశం నిధులు కల్పించింది. ఆనాడు ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రారంభించడానికి ఆర్థిక పరిస్థితులు సరిపోవడంలేదని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. అదేమిటంటే మొదటి విడతలో ఐదు కళాశాలలు ప్రారంభిస్తాం , రెండవ విడత 5 కళాశాలలు అదేవిధంగా మూడో విడతలు ఏడు కళాశాలలో ప్రారంభిస్తామని వైఎస్సార్సీపీ ప్రభుత్వం తెలిపింది.విద్యార్థులకు ఇచ్చిన హామీలో భాగంగా మొదటి విడతలో ఐదు మెడికల్ కళాశాలలు నిర్మాణం సకాలంలో పూర్తి చేసి మచిలీపట్నం , ఏలూరు, విజయనగరం, రాజమహేంద్రవరం , నంద్యాలలో ప్రారంభించి
మెడికల్ కళాశాలలో జీవో నెంబర్ 107, 108 అమలుపరస్తు ఏ,బీ,సీ కేటగిరీలుగా డివైడ్ చేసి ఏ క్యాటగిరి కన్వీనర్ కోటా కింద బి కేటగిరి 12 లక్షల సంవత్సరానికి సీ క్యాటగిరి 20 లక్షలు సంవత్సరానికి అని నిర్ణయించారు.జీవో సారాంశం కళాశాలలో నిర్మాణం చేపట్టాలంటే ప్రభుత్వం చేతిలో నిధులు లేవని సెల్ఫ్ ఫైనాన్స్ కోట అనే పేరుతో విద్యార్థుల స్వయంగా తమ కళాశాలలను తమ తీసుకుని వచ్చి రుసుము తోనే కళాశాల అభివృద్ధికి తోడ్పడుతారని సారాంశంతో జీవో నెంబర్ 107,108 అమలుపరిచారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్నటువంటి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఇప్పటి విద్యాశాఖ మంత్రి యువగలం పాదయాత్ర చేసేటప్పుడు వేలాది మంది విద్యార్థి యువతను సమీకరించి ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వైద్య విద్యను అంగట్లో సరుకులాగా అమ్మేస్తున్నారు మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే ఈ




జీవో నెంబర్ 107 ,108 రద్దు చేస్తాను వైద్య విద్యను ప్రతి ఒక్క విద్యార్థికి అందే విధంగా చర్యలు చేపడతానని మైకుల ముందు ఉదర కొట్టినటువంటి లోకేష్ విద్యార్థుల పక్షాన మాట్లాడకుండా ముళ్లే నక్కపై తాటికాయ పడిందనే చందా ప్రకారం గత ప్రభుత్వం కేవలం సెల్ఫ్ ఫైనాన్స్ కోట పేరుతో 50% పర్సెంట్ సీట్లను కార్పొరేట్ విధానంగా నడిపారు ప్రయత్నిస్తే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దాన్ని అడ్డుకుంటామని అధికారం చేపట్టిన తర్వాత ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ కుటమి ప్రభుత్వం ఏకంగా పి 4 (%ఞఞఞ%) పద్ధతిలో ప్రైవేట్ , పీపుల్ , పబ్లిక్, పార్ట్నర్షిప్ అనే విధానంతో ఏకంగా మెడికల్ కళాశాలలన్నీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగించడం కోసం ప్రైవేట్ భాగస్వామ్యం చేస్తున్నారు . దీనివల్ల బడుగు బలహీనవర్గాల, మధ్యతరగతి విద్యార్థులకు తీరని శాపంగా మారుతోంది. డబ్బు ఉన్న వాడు లక్ష కోట్లు ఖర్చుపెట్టి లేదా అప్పులు చేసి మరి విద్యను అభ్యసిస్తారు. వైద్యునిగా స్థిరపడిన తర్వాత కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఆధునిక భవనాలు, వైద్య యంత్ర పరికరాలు ఏర్పాటు చేసి పెట్టుబడిగా పెట్టి వైద్య రంగాన్ని వ్యాపారంగా తయారు చేశారు, తద్వారా పేద మధ్య తరగతి ప్రజలను అక్కడ కూడా దోపిడీ చేస్తున్నారు కావున కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 107, 108 లను రద్దు వెంటనే రద్దుచేసి మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రైవేట్ భాగ్యసామ్యంలో నిర్వహించాలని ఆలోచన విరమించుకోవాలని లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాలుగా విద్యార్థుల్లో చైతన్యం కలిగించి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైద్య విద్య అందరికీ అందే విధంగా సమరశిల పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 19)** ఈరోజు తెల్లవారుజామున గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని ప్రియదర్శిని హెటల్ ముందు రోడ్డు ప్రమాదం జరిగింది. ధర్మరెడ్డి కుటుంబ సభ్యులంత కలిసి నంద్యాలకు కారులో వస్తుండగా కారు అదుపుతప్పి బోల్తా పడింది. కారులో మొత్తం ఆరుగురు ఉండగా అందులో పుల్లారెడ్డి,లక్ష్మిసుబ్బమ్మ భార్యాభర్తలు మృతి చెందారు.. విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కర్నూలు లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న మార్చారిలో ఉన్న మృత దేహాలను చూసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# కర్నూలు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను..

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19( రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. స్టేట్ క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్లో లీనియర్ యాక్సిలరేటర్, సి.టి సిమ్యులేటర్, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, మెడికల్ ఆంకాలజీ వార్డులను మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. క్యాన్సర్ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేశానన్నారు. ఆసుపత్రిలో అన్ని విభాగాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కర్నూల్ మెడికల్ కాలేజీకి ఎంతో చరిత్ర ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది పేరొందిన డాక్టర్లు కర్నూల్ మెడికల్ కాలేజీలోనే చదివారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తన శాఖకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎంతో కష్టపడుతున్నారన్నారు. కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిని నెలకు లేదా రెండు నెలలకు ఒకసారి తప్పకుండా విజిట్ చేయాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని.. మంత్రి టి.జి భరత్ కోరారు.

# పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలి.






కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19(రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు, శనివారం విశ్వ హిందూ పరిషత్, కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో%ఞ%.ఇటీవల పార్లమెంటులో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్ లో హిందువులపై జరిగిన మారణ కాండను వ్యతిరేకిస్తూ%ఞ% కర్నూలు కలెక్టర్ కార్యాలయం మహాత్మా గాంధీ విగ్రహం ముందు జరిగిన "నిసనధర్నా" మరియు జిల్లా కలెక్టర్ ద్వారా గౌరవం రాష్ట్రపతి కి వినతి పత్రం అందించారు.ఈ నిరసన ధర్నాలో కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి మాట్లాడుతూ%ఞ% వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించడం పేరుతో బెంగాల్ మొత్తం హింసాకాండలో కాలిపోతున్న తీరు, హిందువులను హింసిస్తున్న తీరు, జాతి వ్యతిరేక, హిందూ వ్యతిరేక శక్తులకు తమ కుట్రలను ఎటువంటి అడ్డంకులు లేకుండా అమలు చేయడానికి స్వేచ్ఛ ఇస్తున్న తీరు చూస్తే బెంగాల్లో పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని స్పష్టమవుతోంది. ముర్షిదాబాద్లో ప్రారంభమైన ఈ భయంకరమైన హింస ఇప్పుడు బెంగాల్ అంతటా వ్యాపించింది.విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర సభ్యులు మాట్లాడుతూ%ఞ% 1. బెంగాల్లో భారతదేశ సమాఖ్య నిర్మాణాన్ని నాశనం చేయడం ద్వారా తన ప్రభుత్వాన్ని మరియు ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి మమతా ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్ళగలదు. 2. బెంగాల్లో జాతీయ భద్రత ప్రమాదంలో ఉంది. బంగ్లాదేశీ, రోహింగ్యా చొరబాటుదారులను స్వేచ్ఛగా ప్రవేశించడానికి అనుమతిస్తున్నారు. వారి ఆధార్ కార్డులు తయారు చేయబడుతున్నాయి. పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలు పెరుగుతున్నాయి3. హిందువులపై హింస పెరుగుతోంది మరియు కోర్టు ఆదేశాల మేరకు మాత్రమే హిందూ పండుగలకు అనుమతి ఉంది.ఈ కార్యక్రమంలో%ఞ% ప్రాంత కోశాధికారి సందడి మహేష్ జిల్లా కార్యదర్శి నాగరాజు బజరంగ్దళ్ సంయోజక్ సాయిరాం జిల్లా సామాజిక సమరసతా ప్రముఖ జంపాల నవీన్ జిల్లా బజరంగ్దళ్ కార్యకర్తలు భగీరథ హరికృష్ణ సురేష్ యశ్వంత్ సాయినాథ్ రాము, ప్రఖండ కార్యదర్శులు జిల్లా బజరంగ్దళ్ కార్యకర్తలు భాజపా నాయకులు చంద్రమౌళి ఆర్ఎస్ఎస్ సభ్యులు రామకృష్ణ రామాంజనేయులు, కుల సంఘాల ధార్మిక సంస్థల కార్యకర్తలు హాజరయ్యారు.

# ఈ-వ్యర్థాల పునరుత్పత్తితోనే మానవ మనుగడ

**-స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి టి.జి. భరత్ - ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు**
**- ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా 2047 విజన్ ప్రణాళికలు -ఈ-చెక్‌కి ప్రజల భాగస్వామ్యం కీలకం**







**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఎలక్ట్రిక్ వస్తువుల ఆవశ్యకత కీలకంగా మారిందని, అయితే అవి మానవ మనుగడకు, పర్యావరణానికి అంతే హాని చేకూర్చిస్తాయని, వాటిని పునరుత్పత్తి ద్వారా పునర్వినియోగం చేసుకుంటేనే మానవ మనుగడ సాధ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-చెక్ (ఎలక్ట్రిక్ వ్యర్థాలు పునర్వినియోగం) అంశంపై కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధ్వర్యంలో స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక కౌన్సిల్ హాలులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు మంత్రి టి.జి. భరత్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య హాజరయ్యారు.

ముందుగా ఆవరణలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వ్యర్థాల స్టాల్స్‌ను పరిశీలించి, అనంతరం కౌన్సిల్ హాల్లో పారిశుధ్య తనిఖీదారులు, శానిటేషన్ సెక్రటరీలతో సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో ప్రసంగాల అనంతరం ఈ-వేస్టేజ్ పోస్టర్లను ఆవిష్కరించి, హాజరైన సిబ్బందిచే కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఈ-వేస్ట్ సేకరణ మొబైల్ వాహనాన్ని ప్రారంభించి, ఈ-చెక్ గ్రీన్ వాక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే అశోక్ నగర్ కే.సి. కెనాల్ వద్ద పాకెట్ పార్క్ వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల అమరావతిలో ఓ కంపెనీ ప్రతినిధులతో రాష్ట్రంలో ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు, వాటి ద్వారా ఆదాయం సైతం సమకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబు యోచిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవి వచ్చేంత వరకు రెడ్యూస్ రియూజ్ రిసైక్లింగ్ సెంటర్లకు, ప్రజలు ఈ వ్యర్థాలను అందించాలని కోరారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, లక్ష్యాలు ప్రతిబింబించేలా విజన్-2047 ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించి, పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. ఎలక్ట్రిక్ వ్యర్థాలు మానవాళికి, పర్యావరణానికి ముప్పు కలగనీయకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని, కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు ప్రజల్లో చైతన్యం కలిగించాలని కోరారు. కాలువల్లో, నదుల్లో వ్యర్థాలను వేయడం ద్వారా తిరిగి మానవాళిపైనే ప్రభావం చూపుతాయని, అటువంటి పొరపాట్లు చేయకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గత ప్రభుత్వం వేసిన చెత్త మీద పన్నును కూటమి ప్రభుత్వం తొలగించడం జరిగిందని, నగరంలో పారిశుద్ధ్యంపై టార్గెట్లు పెట్టుకుని పని చేస్తున్నామని వెల్లడించారు. నగరంలో వేసవి ఎండ తీవ్రత నుండి విముక్తి పొందేందుకు పచ్చదనం పెంపు, క్రీడా రంగ అభివృద్ధి, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రాబట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గత ప్రభుత్వం చేసిన జరిగిన తప్పిదాలను సరిచేసుకుంటూ వీటన్నింటినీ నెరవేర్చేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రతి నెల మూడో శనివారం ఒక కొత్త నినాదం అమలులోకి తీసుకొని వస్తుందని, దాన్ని సమాజంలో అమలు పరచవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడానికి, ఈ కొత్త జనరేషన్లో మనకు ఎదురైతున్న సమస్యలు ఈ వేస్ట్, కెమికల్స్, ప్లాస్టిక్ , ఇవన్నీ ఎక్కువగా జనరేట్ అవుతున్నాయని, అయితే వీటన్నిటిని ఛాలెంజ్‌గా తీసుకుందన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ప్రభుత్వం అన్వేషించి, ప్రతి నెల ఒక నినాదంతో పర్యావరణాన్ని పరిశుభ్ర కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మార్చి నెలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను ఎలా నివారించుకోవాలి అనే దాని పైన ఏప్రిల్ మాసంలో ఈ వెస్ట్ పైన వాటిని ఏ విధంగా నివారించుకోవాలి అనేది ఈ నెల నినాదం భూమిలో కరిగిపోయేటువంటి వస్తువులు పర్యావరణానికి ఇబ్బంది కలిగించవు, భూమిలో కరిగిపోనటువంటి వస్తువులు ఇబ్బందులు కలిగిస్తాయి కావున వీటిని వాడకము కూడా వీలైనంతవరకు తగ్గించుకోవాలి అని అన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు మానవాళికి నిత్యం వినియోగ పడుతున్నాయి, వాటిని డిస్పోస్ చేయడంపై కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది అని అన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు సెల్ఫోన్, కంప్యూటర్స్ ఇవన్నీ మానవుని జీవితంలో ఒక భాగం అయినాయి, వీటి లైఫ్ టైమ్ తర్వాత పర్యావరణానికి హాని కలగకుండా వాటి డిస్పోస్ చేసుకోవాలన్నారు. ఇలాంటి వాటికోసం ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ లలో గ్రామ పంచాయతీలలో ఆర్ఆర్ఆర్ రెడ్యూస్, రియూజ్ , రీసైకిల్ సెంటర్స్ ఏర్పాటు కోవాలని చెప్పిందని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ వేస్ట్ కలెక్ట్ సెంటర్లు ఉంటాయి. వాటి యందు కరెంటు బల్బులు, పనికిరాని మొబైల్స్, నిరుపయోగమైనటువంటి కంప్యూటర్స్ వాటన్నిటిని ఆ సెంటర్లలో అందజేయాలన్నారు. ఇలాంటి వాటి పైన ఎస్ హెచ్ జి గ్రూపులకు అవగాహన కొరకు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్ ఆర్ ఆర్ సెంటర్ లకు వచ్చిన వేస్టేజ్ అంత కొన్ని సంస్థ లకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. వారు వాటిని హాని కలగకుండా డిస్పోస్ చేస్తారని అన్నారు. ప్రస్తుతం కార్యాలయాల్లో, గృహాల్లో కూడా ఈ వేస్ట్ జనరేట్ అవుతోంది వాటన్నిటిని కూడా ఈ వేస్ట్ కేంద్రాలకు పంపించాలని వీటి కొరకు ఈ వేస్ట్ సేకరణ మొబైల్ వాహనాలు కూడా ఇంటింటికి తిరుగుతాయని అందరూ సహకరించి ఈ వేస్ట్ ను ఈ వాహనానికి అందించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఇవే కాకుండా సాలిడ్ వేస్ట్ సెంటర్లు ఇప్పుడు బాగా రన్ అవుతున్నాయని, ముఖ్యంగా ఇంటిలోని తడి చెత్త పొడి చెత్తను కచ్చితంగా వేరుచేసి వచ్చిన పారిశుధ్య కార్మికులకు అందించినట్లయితే సాలిడ్ వేస్ట్ ప్రాసెస్ చేస్తారని దాని ద్వారా కంపోస్ట్ ఎరువులను తయారు చేసుకొని వాటిని మరలా ఉపయోగించుకోవచ్చు అని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఇవన్నీ విజయవంతంగా జరగాలంటే ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛంద - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర సాధనకు అనేక కార్ర్యమాలకు శ్రీకారం చుట్టిందని, అందులో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఒకటన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు గతంలో పని చేసినప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి నాంది పలికారని, తాజాగా ఇప్పుడు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శ్రీకారం చుట్టారన్నారు. స్వర్ణాంధ్రకు సాధనకు మొదట రాష్ట్రం స్వచ్ఛతతో ఉండాలనే ఉద్దేశ్యంతో, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ హితం కోసం ప్రజలందరూ పాటు పడాలని కోరారు. ప్రతి నెల మూడో శనివారం, ఒక అంశంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు శ్రీకారం చుట్టిందన్నారు. వ్యర్థాలను నగరపాలక సంస్థకు అందిస్తేనే, మానవాళి మనుగడ, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ ఈఈ పి.వి. కిశోర్ రెడ్డి, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, కార్పొరేటర్ కురుబ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

---

## స్వచ్ఛభారత్ కార్యక్రమం



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19(రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి లీలా వెంకట శేషాద్రి మరియు వారి ఉద్యోగులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ ప్రాంగణంలోని చెత్తనంతా క్లీన్ చేసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేశారు.

## ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్19( రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణ యందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సిబ్బందితోపాటు నిర్వహించి స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడమైనది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమం లో భాగంగా ఎక్సైజ్ పోలీస్ స్టేషను పరిసరాలను శుభ్రం చేయడం జరిగినది అనంతరం ప్రాంగణంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం కాంపౌండ్ నందు మానవహారం నిర్వహించి ప్రతినిత్యం స్టేషన్ ఆవరణను శుభ్రంగా ఉంచే విధంగా చేయాలని జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు ప్రతిజ్ఞ చేయించడమైనది.

## 10 లీటర్ల నాటు సారా స్వాధీనం వ్యక్తి అరెస్టు



**కాకినాడ జిల్లా.**
**ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

కాకినాడ జన హితం: సామర్లకోట మండలం వెంకట కృష్ణరాయపురం లో అంజంగి వీరభద్రరావు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతను వద్ద పది లీటర్ల నాటు సారాను కాకినాడ ఉత్తర ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరము అతనిని రిమాండ్కు పంపించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ కె రామమోహన్ రావు, ఎం వి వి బి కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

---

## అధునాతనమైన వసతులతో కర్నూలు స్టేట్

# క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అందుబాటులోకి తెచ్చాం

### రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష్ఠపరుస్తున్నాం

### రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్





**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 19:(రిపబ్లిక్ న్యూస్)**

అధునాతనమైన వసతులతో కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అందుబాటులోకి తెచ్చాం అని రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

శనివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటు చేసిన లీనియర్ ఆక్సిలరేటర్, సి.టి.సిములేటర్ యంత్రాలు, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, మెడికల్ అంకాలజీ వార్డు లను రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ కలిసి ప్రారంభించారు..

ఈ సందర్భంగా కాన్సర్ ఇన్స్టిట్యూట్ లోని అన్ని వార్డులను పరిశీలించి, దాదాపు రెండు గంటల సమయం పైగా రోగులతో ముచ్చటిస్తూ గడిపారు.. కేన్సర్ నివారణ విభాగము , అత్యవసర విభాగం, మెడికల్ ఆంకాలజీ వార్డ్ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న రోగులు తిప్పమ్మ, రాజేశ్వరి, సుప్రియ, చిన్నప్ప, రాజు లతో మాట్లాడుతూ వైద్యం విధంగా అందుతోంది, డాక్టర్లు బాగానే చూసుకుంటున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని రోగులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సూపర్ స్పెషాలిటీ లోని కార్డియో థోరాసిక్ వ్యాస్కులర్ సర్జరీ వార్డు ను పరిశీలిస్తూ బై పాస్ సర్జరీ చేయించుకున్న వారితో మాట్లాడుతూ వారి ఫీడ్ బ్యాక్ ను మంత్రి తీసుకున్నారు..రోగులు స్పందిస్తూ, డాక్టర్లు వైద్య సేవలు చాలా బాగా అందిస్తున్నారని, సమస్యలు లేవని చెప్పడంతో మంత్రి సంతోషించారు..

అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో లేని విధంగా కేన్సర్ ఇన్స్టిట్యూట్ లో 28 కోట్ల రూపాయల విలువ గల అత్యాధునిక లీనియర్ ఆక్సిలరేటర్ ను, దాదాపుగా 2 కోట్ల 50 లక్షల రూపాయలు విలువ చేసే అనేక రోగ నిర్ధారణ పరికరాలను కూడా ప్రారంభించామన్నారు..తద్వారా రాష్ట్రంలో అధునాతమైన క్యాన్సర్ చికిత్స కర్నూలు లో అందబోతుందన్నారు.... ఇప్పటికే కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్య రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తోందన్నారు... సర్జికల్ ఆంకాలజీ, జనరల్ ఆంకాలజీ లలో ఊహకు అందని సర్జరీలను వైద్యులు చేశారన్నారు.. 14 సంవత్సరాల అమ్మాయికి అత్యాధునిక బ్రెయిన్ సర్జరీ చేశారన్నారు.. ఈ విధంగా అత్యాధునిక పద్ధతిలో వైద్యులు అనేక సర్జరీలు చేశారన్నారు..వార్డులను పరిశీలించి రోగులను పరామర్శిస్తున్న సమయంలో వారు వైద్యులు అందిస్తున్న సేవలుపట్ల చాలా సంతృప్తి వ్యక్తం చేశారని మంత్రి పేర్కొన్నారు. వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని మంత్రి వైద్యులను వైద్య సిబ్బందిని అభినందించారు.. ఇదే విధంగా రోగులకు అందించే వైద్య సేవలను కొనసాగించాలని మంత్రి సూచించారు.. రాష్ట్రంలోనే గర్వించదగ్గ వైద్య సంస్థగా, వైద్య కళాశాలగా కర్నూలు ఆస్పత్రిని తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు..సంవత్సరం కిందట సమీక్ష నిర్వహించినప్పుడు వైద్య రంగంలో అనేక కొరతలు కనిపించాయన్నారు.. ప్రధానంగా డాక్టర్ల కొరత ఉండేదని, 40 శాతం డాక్టర్ల కొరత ఉంటే ఇటీవలే రీడిప్లాయిమెంట్ చేయడం జరిగిందన్నారు.. అందులో భాగంగా ఆదోని, ఇతరత్రా ప్రాంతాల నుండి డాక్టర్లను, బోధన సిబ్బందిని కర్నూలుకి తీసుకొని వస్తే కేవలం 6 నుండి 7 శాతం మాత్రమే టీచింగ్ స్టాఫ్ కొరత ఉందన్నారు.. అసిస్టెంట్ ప్రొఫెసర్ లు, కింది స్థాయిలో ఇంకా కొరత ఉందని వాటిని రిక్రూట్మెంట్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. గత ప్రభుత్వం రిక్రూట్మెంట్ జీరో వేకెన్సీ పాలసీ అని చెప్పారు కానీ సిబ్బంది నియామకంలో చాలా కొరత ఉందన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష్టపరిచే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. 2018 సంవత్సరంలో కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్న సమయంలో కేంద్రం నుండి 60 శాతంతో రాష్ట్రం నుండి 40 శాతంతో 120 కోట్ల రూపాయలతో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మంజూరు అయిందన్నారు... ఐతే కేంద్రం నుండి నిధులు విడుదల అయినప్పటికీ పనులు మొదలు పెట్టకుండా గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు.. రాయలసీమలో చాలామంది పేద ప్రజలు ఉన్నారని, క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతూ పోతున్నాయన్నారు.. 2022 సంవత్సరంలో 73 వేల కొత్త క్యాన్సర్ కేసులు వస్తే అందులో 41 వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు..అయినా కూడా గత ప్రభుత్వం కేన్సర్ ఇన్స్టిట్యూట్ పై శ్రద్ధ పెట్టలేదన్నారు.అధునాతమైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్లు సిద్ధంగా ఉన్నారని, వారికి ఇన్ఫ్రా స్ట్రక్చర్, ఎక్విప్మెంట్, సర్జికల్ ఫెసిలిటీ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు..కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి సమీక్షలు నిర్వహించుకుని 3 నెలల పాటు ఏమి కొరతలు ఉన్నాయని విషయాలను గుర్తించేందుకుగాను ఒక ఏడిఎమ్ఈ ని నియమించడం జరిగిందన్నారు.. 45 కోట్ల రూపాయలు విలువైన అధునాతమైన పరికరాలకు 3 నెలల్లో సమకూర్చామన్నారు.. అదే విధంగా మౌలిక సదుపాయాలను కూడా కల్పించామన్నారు.. కొంతమంది ప్రత్యేక బోధన సిబ్బంది రావాల్సి ఉందని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.. మార్చి 30 వ తేది నాటికి క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మౌలిక సదుపాయాలు పూర్తి చేసుకుని, టెక్నీషియన్లు డాక్టర్లు స్పెషలిస్టులు సూపర్ స్పెషలిస్టులు కూడా అందుబాటులోకి రావాలని లక్ష్యాన్ని పెట్టడం జరిగిందని, కానీ మార్చి 4 వ తేదీకే నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి ట్రైల్ బేస్ మీద అనేక రకాలైన సర్జరీలు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించారన్నారు.. ఈ విధంగా సేవాభావం అంకితభావం ఉన్న డాక్టర్లు ఉన్నప్పుడు వారిని మోటివేట్ చేసి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయాలను గత ప్రభుత్వం మరిచినప్పటికీ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య రంగంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమీక్షలు నిర్వహించి వైద్యులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు.. కేంద్ర ప్రభుత్వం నుండి వైద్య రంగానికి సంబంధించి సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు.. ప్రత్యేకించి వైద్య రంగానికి 15 వ కమిషన్ కింద నిధులు వస్తున్నాయన్నారు.. ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కింద కూడా పెద్ద ఎత్తున నిధులు లభిస్తున్నాయన్నారు. కింది స్థాయి పీహెచ్సీ నుండి కూడా వైద్య సేవలు పటిష్టంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో కేవలం ఆంధ్రప్రదేశ్ కి సంబంధించిన రోగులే




కాకుండా కర్ణాటక, తెలంగాణ నుండి వచ్చి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో 20 నుండి 25 లక్షల వరకు అందించే వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నారని విషయాన్ని అదేవిధంగా రోగులను వైద్యులు కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారని విషయాన్ని ప్రజలలోకి తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత మీడియాపై ఉందని మంత్రి సూచించారు.

కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఏపీఎంఎస్ఐడి సి చైర్మన్ శ్రీనివాసరావు , జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,అకడమిక్ డి ఎం ఈ డా.రఘునందన్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా .వెంకటేశ్వర్లు,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, కేన్సర్ ఇన్స్టిట్యూట్ వైద్యులు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్లు, డైరెక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 19):** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# జేఈఈ మేయిన్స్ ఫలితాలలో నారాయణ విద్యార్థులు ప్రభంజనం

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19(రిపబ్లిక్ న్యూస్):**
జేఈఈ మేయిన్స్ ఫలితాలలో ఫలితాలలో మరోసారి కర్నూలు నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం ప్రశంసించింది. కర్నూలు నారాయణ కళాశాల నుండి టి.మిథున్ సాయి 99.91 పర్సంటైల్తో 1464 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 253వ ర్యాంకు, కె. జీవన్ కుమార్ 99.85 పర్సంటైల్తో 2430 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 447వ ర్యాంకు, కె. చరణ్ కుమార్ 99.84 పర్సంటైల్తో 2605 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 488వ ర్యాంకు, ఎస్. శివ ధనుష్ 99.48 పర్సంటైల్తో 8180 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, ఖాజా ఫౌజాన్ అహ్మద్ 99.43 పర్సంటైల్తో 8930 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 1091వ ర్యాంకు, కె.సాయి శృతి99.43



పర్సంటైల్తో 8933 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, ఎస్. సాయి మానస్ గౌడ్ 99.29 పర్సంటైల్తో 11030 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 2504వ ర్యాంకు, కె. సాయి భాస్కర్ 99.21 పర్సంటైల్ 12263 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, ఎన్ హర్షిత 99.19 పర్సంటైల్తో 12470 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, ఎమ్. శాంతా జోన్స్ 99.10 పర్సంటైల్తో 13970 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 3284వ ర్యాంకు, డి.ధరణి 99.09 పర్సంటైల్తో 14139 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 1845వ ర్యాంకు, ఎ. ఫణిశ్రీ సౌగంధ్ 98.81 పర్సంటైల్తో 18433 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, టి.రాహుల్ అపురూప్ 98.57 పర్సంటైల్తో 22050 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, కె. తన్మయి రెడ్డి 98.49 పర్సంటైల్తో 23168 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, జె.ప్రణీత్ రెడ్డి 98.38 పర్సంటైల్తో 24916 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డి.జి.ఎమ్. టి.గోవర్ధన్ రెడ్డి, డీన్లు ఆంజనేయ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, డి. వేణు గోపాల్ రెడ్డి ప్రిన్సాల్స్ బి. విజయ మోహన్, పి. సుజాత, ఎన్. సారిక , ఎ.సరిత అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏపీ ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాల కోసం నేటి నుండే నిరుద్యోగులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోండి

## :-డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు (సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు).

**పాములపాడు ఏప్రిల్ 19 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో ఏపీ ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఆర్థిక సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి, ఆన్ లైన్ వెబ్ సైట్ ప్రారంభమైనదని, నిరుద్యోగులు నేటి నుంచి మే నెల-10వ తేది వరకు మీసేవా కేంద్రాలలో, గ్రామ సచివాలయాలలో అప్లై చేసుకోవాలని అన్నారు.
ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఽ% వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరుద్యోగులు ఏపీ ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ కొరకు దరఖాస్తులు చేసుకోవడానికి అర్హతలు ఇవి ఉండాలన్నారు. లబ్ధిదారుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలని, దీనికి సంబంధించిన కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. లబ్ధిదారుడు ఆంధ్రప్రదేశ్ కు







చెందిన వారై ఉండాలన్నారు. లబ్ధిదారుల వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 50 ఏళ్ల లోపు ఉండాలన్నారు. లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్) కేటగిరీ కింద నమోదు అయ్యి ఉండాలన్నారు. స్వయం ఉపాధి పథకాల కొరకు రవాణా రంగానికి సంబంధించి లబ్ధిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. లబ్ధిదారునికి జనరిక్ ఫార్మసీ పథకాలకు డి.ఫార్మసీ/ బి.ఫార్మసీ/ ఎం.ఫార్మసీ అర్హతలు ఉండాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన పత్రాలుఆధార్ కార్డు, మరియు ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబర్ తో సహా, రేషన్ కార్డు,కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం,రవాణాకు సంబంధించి డ్రైవింగ్ లైసెన్స్ లతో మీ దగ్గరలోని మీసేవా కేంద్రాలలో గాని, గ్రామ సచివాలయాలలో గాని దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. కనుక ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కోసం నిరీక్షణ చేయకుండా మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిరుద్యోగుల కోసం ఏర్పాటుచేసిన ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ సద్వినియోగం చేసుకోని స్వయం ఉపాధిని పొంది, అందరికీ ఆదర్శంగా, జీవితంలో ముందడుగు వేయాలన్నారు.

# కర్నూలు జిల్లా వ్యాప్తంగా పోషణ్ పక్వాడ కార్యక్రమాలు





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19(రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు మరియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్, కర్నూలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్మలా నగర్, కర్నూలు (అర్బన్) అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ అనురాధ మాట్లాడుతూ పోషణ్ అభియాన్ శిశువు జీవితంలోని మొదటి 1000 రోజుల పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను మరియు పోషణ్ ట్రాకర్ యొక్క ఉపయోగాన్ని తెలియజేశారు. క్షేత్ర ప్రచార సహాయకులు ఫణికుమార్ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ 2025 యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలు మరియు పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించి పోషకాహార భారత్ను నిర్మించే దిశగా ఒక అడుగు ముందుకు వేయడం అని అన్నారు. వికసిత్ భారత్ సంకల్పంలో భాగంగా ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించడం కోసం కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. పోషణ పక్వాడాలో భాగంగా పౌష్టికాహార ప్రదర్శన, గర్భవతులకు సీమంతాలు మరియు పౌష్టికాహార కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు మరియు మహిళలు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్రాలు పంపిణీ కార్యక్రమం మరియు జొన్నలు కొనుగోలు..





కర్నూలు క్రైమ్ (ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 19) ఈరోజు గడివేముల మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు పౌరసరఫాల శాఖ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ





యంత్రాలు పంపిణీ కార్యక్రమం మరియు జొన్నలు కొనుగోలు కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం శాసనసభ్యురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గారు, రైతులు,వ్యవసాయ శాఖ అధికారులు,పౌరసరఫాల శాఖ అధికారులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దొంగలింపబడ్డ 454 మొబైల్ ఫోన్ లను బాధితులకు అందజేసిన కాకినాడ జిల్లా ఎస్పీ

**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19( రిపబ్లిక్ న్యూస్) :**
శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో దొంగలింపబడ్డ పోగొట్టుకున్న 454 మొబైల్ ఫోన్ బాధితులకు కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపిఎస్., స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ...ఇప్పటివరకు కాకినాడ జిల్లాలో 9 విడుతలుగా 2,551 మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి, భాదితులకు అందజేసామని తెలిపారు.
ఈ రోజు 9వ విడతగా సుమారు 80 లక్షల రూపాయలు విలువ గల 454 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది. వేసవికాలంలో విహార యాత్రలకు వెళ్లే వారు, వారిఇంటి రక్షణ కొరకు సమీపంలో గల పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చినట్లయితే, (లాక్డ్ హౌామ్ మోనిటరింగ్ సిస్టం) ద్వారా సి సి కెమెరాలు ఏర్పాటు చేసి, పోలీసు వారి నిఘా పెడతారని, ఈ సేవలను



వినియోగించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.
కాకినాడ నగరంలో రాబోవు రోజుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఇంకా పెంచి, ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు, తమ ఫోన్లు తిరిగి అప్పగించిన కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్, ఐపిఎస్., కి మరియు జిల్లా



పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపిఎస్ పాటుఅదనపు ఎస్పీ పరిపాలన భాస్కరరావు అదనపు ఎస్పీ ఐపిఎస్ శ్రీనివాసరావు, ఎస్డిపిఓ కాకినాడ మనీష్ దేవరాజ్ పాటిల్., ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథం పెంపొందింప చేయడమే యేసు క్రిస్తు బోధనలు

## - రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**
**ధర్మారంఏప్రిల్,19( రిపబ్లిక్ న్యూస్)**
ప్రజల లో సేవా భావం ను పెంపొందించడానికి యేసు క్రీస్తు బోధనలు ఎంతగానో ఉపయోగ పడతాయని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్



ఠాకూర్ అన్నారు. ఇంటర్ డి నామినేషన్ పోస్టల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం గోదావరిఖని లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రామగుండం ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సేవా దృక్పథం పెంపొందించడమే జీసస్ బోధన అని అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి రామగుండం కార్పోరేషన్ మున్సిపల్ ఆఫీస్ వరకు మొదలైన జీసస్ ఫర్ రన్ యాత్ర నిర్వహించారు. జీసస్ ప్రవచనాలు చాలా పవిత్రమైనవని సేవ నిరతిని త్యాగాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన భగవత్ స్వరూపులు జీసస్ అని అయన పేర్కొన్నారు. రామగుండం నియోజక వర్గంలో విద్యార్థుల కు,మహిళలకు ఏవైనా ఆకతాయిల వల్ల ఇబ్బందులు ఎదురైతే తనకు,పోలీసుల కు నేరుగా సమాచారం ఇవ్వలాని ఎమ్మెల్యే సూచించారు. రామగుండం నియోజకవర్గ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో యేసు సోదరులతో పాటు పాస్టర్స్ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బా పాలు వద్దు..తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

**పోషణ్ పక్వాడలో ఎమ్మెల్యే జయసూర్య..**

**నందికొట్కూరు,:: ప్రతినిధి ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
డబ్బా పాలు పిల్లలకు వాడటం వల్ల వారి ఆరోగ్యం దెబ్బతింటుందని తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యపరంగా శ్రేష్టం ఉంటుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని సీడీపీఓ కార్యాలయం ప్రాంగణంలో ఉదయం 11:45 కు ప్రారంభమైన పోషణ్ పక్వాడ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జయసూర్య హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే మరియు డీఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, రెండవ వార్డ్ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్,సీడీపీఓ కోటేశ్వరమ్మ జ్యోతి ప్రజ్వలన చేశారు. తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే ప్రతి ఒక్కటిని




కూడా సక్రమంగా వినియోగించుకోవాలని వాటిని వృధా చేయవద్దని ఎమ్మెల్యే వారికి సూచించారు. గర్భవతులకు శ్రీమంతంతో ఎమ్మెల్యే ఆహ్వానం పలుకుతూ వారిని ఆశీర్వదించారు. వారికి పండ్లు గాజులు తదితర వాటిని అందజేశారు. అదే విధంగా గర్భవతులు బాలింతలు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎమ్మెల్యే వివరించారు. గ్రామాల్లో ఆరోగ్యపరంగా ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలనే వాటి గురించి పల్లెలో వారికి



అవగాహన కల్పిస్తూ ఉండాలని అన్నారు. తర్వాత సీడీపీఓ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ కార్యక్రమం ఈనెల 22 వరకు జరుగుతుందని ప్రభుత్వ పరంగా ఏమైనా సదుపాయాలు వస్తున్నాయో వాటన్నింటినీ గ్రామాల్లో గర్భవతులకు బాలింతలకు చిన్నారులకు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజార్లు వెంకటేశ్వరమ్మ,అనురాధ, శేషమ్మ,వరలక్ష్మీ,రేణుకా దేవి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపోతే చర్యలు తప్పవు

## : హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి :బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ తిరుపాలు

**నందికొట్కూరు, ఏప్రిల్ 19, (రిపబ్లిక్ న్యూస్) :** మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని, ద్విచక్రవాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ పూజారి తిరుపాలు సూచించారు. శనివారం కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్ పి అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్ సూచనలతో నందికొట్కూరు మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో ఎస్ ఐ పూజారి తిరుపాలు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ



గ్రామంలో ఎవరు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు అతివేగంగా నడుపుతూ, రోడ్డుప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని కుటుంబంలో ఒక వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగి కోల్పోతే ఆ బాధ ఎవరు భరించలేనిదన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , త్రీ వీలర్ , ఇతర వాహనాలు నడిపే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్తంభంపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక షెడ్ నిర్మాణానికి భూమి పూజ

**- స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి - రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ లో ఎస్సీ కాలనీలో శ్రమదానం**


స్వామివారిని దర్శించుకున్న అడ్లూరి


ప్రత్యేక షెడ్ నిర్మాణానికి భూమి పూజ


ఎస్సీ కాలనీలో శ్రమదానం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 19( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక షెడ్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.
అనంతరం రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో భాగంగా స్తంభంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కాలనీ మొత్తం చీపుర్లతో ఊడ్చి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ
భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, దాని ఫలాలను అందరికీ అందించాలనే ఉద్దేశంతో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో భాగంగా రెండు రోజుల సర్వోదయ సంకల్ప శిబిరం మరియు శ్రమదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. బ్రిటిష్ వాళ్లకి వ్యతిరేకంగా ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందని, దేశంలో ఉన్న అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేకూర్చే విధంగా బి.ఆర్ అంబేడ్కర్ గారు రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ చింతల రాజయ్య, నాయకులు గొల్లపల్లి మల్లేశం గౌడ్, చెంబర్తి కొమురయ్య యాదవ్, మెరుగు నరేష్, మన్నె జితేందర్, యాగండ్ల గంగయ్య యాదవ్, గండ్ర శ్రీకాంత్ రావు, చెంబర్తి లక్ష్మణ్ యాదవ్, హరి ప్రశాంత్, సప్ప లింగయ్య, కాశ శ్రీధర్, పాదం తిరుపతి, గొంటి కిరీటి, పాకాల నరేష్, పాదం దుబ్బ స్వామి, పోలోజు శ్రీనివాస్ లతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ సీనియర్ నేత చంద్రారెడ్డి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి వెల్గటూర్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డి ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి చంద్రారెడ్డిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి, నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,గూడ రాంరెడ్డి, సంగ రమేశ్ యాదవ్, గాండ్ల చంద్రమౌళి( సీఎం ), గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మ్యాకల సంతోష్ కుమార్ యాదవ్, వన్నెల నర్సింహారెడ్డి, అనుమాల మంజుల, మెరుగు నరేశ్, గండ్ర శ్రీకాంత్ రావు, పోలోజు శ్రీనివాస్, గోపు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య తీవ్రత భరించలేక మహిళా ఆత్మహత్య

**జగిత్యాల జిల్లా ప్రతినిధిఏప్రిల్ 19( రిపబ్లిక్ న్యూస్)**
అస్తమా వ్యాధితో పాటు, అనారోగ్య తీవ్రతను భరించలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెల్గటూర్ మండలంలో చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపెల్లి గ్రామానికి చెందిన పాకాల దేవమ్మ(58) గత 15 సం. నుండి అస్తమా వ్యాధితో బాధపడుతుంది. కాగా గత సంవత్సరం క్రితం కాలు విరగటం వలన శస్త్ర చికిత్స చేయించుకొని మంచానికే పరిమితమయింది. దీంతో తన అనారోగ్య తీవ్రతను భరించలేక శనివారం ఉ.9 గం. కు తన కుటుంబ సభ్యులు పనికి వెళ్లి తిరిగి మ. 01.30 కి వచ్చి చూసే సరికి మృతురాలు ఇంట్లో బట్టలు అరవేసుకునే దండెం కి దొతి తో ఉరి వేసుకొని చనిపోయింది. మృతురాలు పెద్ద కుమారుడు పాకాల తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పంచనామా నిర్వహించి, దర్యాప్తు చేయనైనదని ఎస్సై ఆర్.ఉమాసాగర్ వెల్లడించారు.


మృతురాలి ఫైల్ ఫోటో

# వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- రైతు ఐక్యవేదిక నాయకుల డిమాండ్**





**జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 19 ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఇటీవల కురిసిన వడగళ్ల అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఎకరాకు రూ ఇరవై ఐదు వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పన్నాల తిరుపతి రెడ్డి,జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి డిమాండ్ చేశారు. యాసంగిలో పంటలు సాగు చేసుకున్న రైతులకు వడగళ్ల రూపంలో ఇబ్రహీంపట్నం లోని రైతుల వరి,మామిడి తోటలు,కోతకు వచ్చిన నువ్వు, సజ్జ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేసి, బాధిత రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతు ఐక్యవేదిక నాయకులు కోరారు. ఒక వైపు భూగర్భ జలాలు అడుగంటి పోయి ఉన్న పంటలు కాస్త ఎండిపోయి నష్టాల్లో ఉన్న రైతులకు వడగళ్ల కురిసి పంటలను పూర్తిగా నాశనం చేసి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేసి, ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి,చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణ రెడ్డి, పాపన్న, కొట్టాల మోహన్ రెడ్డి, కోల నారాయణ, నోముల నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# టెట్ అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ యాప్ ఆవిష్కరణ.




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19( రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రం లో డా.ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో తెలంగాణలో టెట్ పరీక్ష కోసం స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీ చేత రూపొందించిన ఆన్ లైన్ క్లాస్ ల నిర్వహణకు గాను " విన్నర్స్ ఆన్ లైన్ యాప్ " ను టెట్ అభ్యర్థుల కోసం ఉచితంగా ప్రారంభించారు. ఈ విన్నర్స్ ఆన్ లైన్ యాప్ రాష్ట్రస్థాయిలో టీచింగ్ చేసే నిపుణుల చేత క్లాసులు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా డా.ప్రసన్న హరికృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో 33 జిల్లాల్లో గల టెట్ అభ్యర్థులు ఈ యాప్ ద్వారా 80 లక్షల విలువ చేసే క్లాసులు ఉచితంగా విని సద్వినియోగపరచుకోవాలని, అంతేకాకుండా టెట్ అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయడానికి సబ్జెక్టు నిపుణులు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని ఎన్ని సార్లయినా, ఎక్కడినుండయినా క్లాసులు వినే అవకాశం అందుబాటులో ఉంచామని వెల్లడించారు. తాను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ, నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతానని, నిరుద్యోగులకు అండగా ఉంటానని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టీం ప్రసన్న హరికృష్ణ సభ్యులు , టెట్ అభ్యర్థులు మరియు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం,ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ ప్రభుత్వము రెవెన్యూ శాఖ తెలంగాణ భూభారతి కొత్త చట్టం ఆర్ ఓ ఆర్ గురించి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామంలోని రైతువేదికలో అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారితో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము రెవెన్యూ శాఖ తెలంగాణ భూ భారతి కొత్త చట్టం ఆర్ఓఆర్ గురించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని,డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భారతి కొత్త చట్టాన్ని ప్రారంభించడం జరిగిందని,ప్రజలకు మేలు చేసే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వచ్చి ఇట్టి భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని,దీని వల్ల ఒక గ్రామానికి చెందిన భూ వివరాలు అన్ని గ్రామ పంచాయతీల స్థాయిలో సెక్రటరీ గారికి అందుబాటులో ఉండటం జరుగుతుందని, భూములకు రక్షణ కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని,దీనివల్ల రైతాంగానికి చాలా మేలు జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని,ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం బంజేరుపల్లె గ్రామానికి చెందిన పులిపాక మల్లమ్మ ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సంబంధించిన లక్ష రూపాయలు చెక్కును అందజేసారుఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# జే ఎన్ టి యు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ ల నిరవధిక సమ్మె




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కొండగట్టు జే.ఎన్.టి.యులో విధులు నిర్వహిస్తున్నకాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ లు తమ డిమాండ్ల సాధన కోసం శనివారం నుంచి సమ్మె కు దిగారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ లు సమ్మె బాట పట్టారు. జే.ఎన్.టి.యు లో సమ్మె కు దిగిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించి, రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే పే స్కేల్, టిఏ, డిఏ లు, అలవెన్స్ లు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ, వినూత్న రీతిలో తీవ్ర ఎండలో గొడుగులు పట్టుకొని కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ లు నిరసన తెలిపారు. గొడుగు ఎండ నుంచి ఎలా రక్షణ కల్పిస్తుందో అలాగే రెగ్యులరైజేషన్ ( ఉద్యోగ భద్రత) అనేది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ లకు అలా రక్షణ కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

# పశ్చిమ బెంగాల్ లో దాడులు చేస్తున్న అల్లరి మూకలను అరికట్టాలి

**- వి హెచ్ పి నాయకులు గుమ్మల్ల సత్యం, అయోధ్య రవీందర్**






**పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్, 19 ( రిపబ్లిక్ న్యూస్)** పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు.పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కేంద్రీయ విశ్వహిందూ పరిషత్ నిరసన కార్యక్రమాల పిలుపు మేరకు గోదావరిఖని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయం ముందు చేరి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మల్ల సత్యం జి విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై దాడులు చేస్తున్న ముస్లిం మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు. సీఎం మమతా బెనర్జీ పైన అనర్హత వేటువేసి ప్రభుత్వాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. దేశంలోని వి ఎచ్ పి నాయకులు భారత రాష్ట్రపతికి లేఖ రాయడం జరిగిందన్నారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ముర్షిదాబాద్ జిల్లాలో ముస్లిం మూకలు హిందువులపై దాడులు చేస్తూ ధనమానప్రాణాలని సైతం తీయడం జరుగుతుందన్నారు. అల్లర్లకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకొని అక్కడ నివసిస్తున్న హిందూ కుటుంబాలకి రక్షణ కల్పించాలని రాష్ట్రపతికి లేఖ రాయడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ బిల్లును నిరసిస్తూ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో తీవ్ర స్థాయిలో అల్లర్లకు దిగడంతో పాటు హిందువులను మూకుమ్మడిగా దాడి చేసి చంపడం జరుగుతుందని అన్నారు. ఈనెల 8వ తేదీన లైబ్రరీ సర్వీసెస్ మంత్రి మౌలానా సిద్ధికి నేతృత్వంలో జమ అయితే ఉలామా అనే సంస్థ ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్లోని ముషీరాబాద్ జిల్లాలో ఆందోళన చేపట్టడం జరిగిందని, ముస్లింల ముసుగులో బంగ్లాదేశ్ నుంచి రోహింగాలు అర్లలకు తెరలేపి హిందువులను చంపడం జరిగిందన్నారు. ఎల్లార్లలో ప్రభుత్వం ఆస్తులు పోలీసు వాహనాలను సైతం తగలబెట్టి హిందువులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారిని అక్కడ నుండి వేరే ప్రాంతానికి భయంతో వెళ్లే విధంగా హింస చేయడం జరిగిందన్నారు. మమత బెనర్జీ ప్రభుత్వంలోని మంత్రి మౌలానా సిద్ధికి హింస చెలరేగడానికి ప్రధాన కారకుడుగా ఉంటూ హిందువులపై దాడులు చేయించిన దాఖలాలు ఉన్నప్పటికీ మమతా బెనర్జీ ప్రభుత్వం కనీసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అల్లర్లకు ప్రధాన కారణమైన ముస్లిం మతోన్మాదులకు మద్దతుగా నిలుస్తూ మంత్రి మౌలానా సిద్ధికి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ వారు చేస్తున్నదని సరియైన విధానం అన్నట్టుగా మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్తంగా ఖండిస్తున్నదని తెలిపారు. బంగ్లాదేశ్ సరిహద్దులో ఫెన్సింగ్ వేసే పనికి అడ్డు తగులుతూ మమతా బెనర్జీ బంగ్లాదేశీయులను భారత్ లోకి అక్రమంగా చొరబాటుకు సహకరిస్తూ సరిహద్దులో ఉన్న జిల్లాల్లో హిందువులని చంపడానికి ప్రోత్సహిస్తుందని విశ్వహిందూ పరిషత్ ఆరోపిస్తూ ఈ ఘటనలో హిందువుల హత్యలకు బాధ్యత వహించి ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్రపతి పాలనని పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో అమలు చేయాలని అక్కడ జరుగుతున్న అల్లర్లను వెంటనే స్వస్తిపలికాలని లేనిచో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ సమాజాన్ని ఏకం చేసి ఉద్యమానికి కార్యరూపం చేస్తామని పశ్చిమబెంగాల్లోని హిందూ సమాజానికి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ద్వారా రాష్ట్రపతికి లేఖ పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ నగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, నేరేడు కొమ్మ వెంకటస్వామి, మునిగాల సంపత్, అడిగొప్పుల రాజు, మేనగోని అరవింద్, చక్రపాణి, అనిరుద్, కొండపర్తి లింగన్న, బండ రాజేష్, మల్లికార్జున్, చంద్రశేఖర్, మమత, భవాని, తిరుమల, లలిత, స్వప్న, రాజేష్, శివ, సంతోష్, శేఖర్, మిట్టపల్లి సతీష్, తరుణ్ కుమార్, గిరి, గోపి ,ఓదెలు, దాసరి కిషోర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# నంద్యాల జిల్లా ఫారెస్ట్ శాఖలో ప్రకంపనలు

మహానంది, ఏప్రిల్ 19,(రిపబ్లిక్ న్యూస్): నంద్యాల జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్( అటవీ) శాఖలో ఒక వివాదాస్పద అధికారిపై రాష్ట్ర స్థాయిలో ఒక కేసుకు సంబంధించి ప్రకంపనలు సృష్టిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఉమ్మడి కడప జిల్లాలోని మైదుకూరు మండలంలోని వనిపెంట చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారులు 2021 సంవత్సరం జనవరి 29న దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగానే రికార్డుల్లో నమోదైన ప్రకారం 49. 699 టన్నుల ఎర్రచందనం మాయమైనట్లు గుర్తించారు. దీనిపై ఇటీవల అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కొంతమంది అధికారులపై అభియోగాలు నమోదుకు ఆదేశించారు. అప్పట్లో అక్కడ పనిచేసిన ఒక అధికారి ప్రస్తుతం నంద్యాల అటవీ శాఖ పరిధిలో ఓ డివిజన్లో పనిచేస్తున్నట్టు తెలుస్తుంది. సదరు అధికారిపై కేసు నమోదు అయిందని వార్త వెలుగులోనికి రావడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే సదరు అధికారిపై పలు అవినీతి ఆరోపణలు వెలువెత్తుతున్నట్లు తెలుస్తుంది. తన వద్ద పనిచేసే క్రింది స్థాయి మహిళా ఉద్యోగులపై వివక్షత చూపించడమే కాక పలు రకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. గతంలో ఒకసారి ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించిన సందర్భంలో లంచం వ్యవహారంలో క్రింది స్థాయి సిబ్బంది నీ బలి పశువు చేసినట్లు సమాచారం. అక్కడ ఏం చేసినా చెల్లుబాటు అయిందని ఇక్కడ కూడా అది చేస్తే చెల్లుబాటు అవుతుంది అనే ధోరణిలో వ్యవహారిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నంద్యాల డివిజన్లో కూడా అక్రమాలకు పాల్పడడంతో పాటు అక్రమ వసూళ్లకు తెర లేపారు అనేది విస్తృతంగా ప్రచారం జరుగుతున్నట్లు తెలుస్తుంది. మహానందిలో గత కొన్ని నెలల క్రితం కొందరి నిందితులను అరెస్టు చేసే క్రమంలో ఆ అధికారి వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారింది. అటవీ శాఖ సిబ్బందితోపాటు, తనపై దాడి జరిగిన కూడా కేసు నమోదు చేయకుండా ఉండడం అత్యంత వివాదాస్పదంగా మారింది. వీటన్నింటికీ కారణం సుంకంబులు సమర్పయామి వ్యవహారం లో భాగమేనని పలువురు భావిస్తున్నట్లు ప్రచారం. వక్రబుద్ధి మారని అధికార నేటికి కూడా తనదైన శైలిలో క్రింది స్థాయి మహిళా ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలల క్రితం మహానంది క్షేత్రానికి దైవ దర్శనార్థమై ఒక రాష్ట్ర స్థాయి అటవీ శాఖ అత్యున్నత అధికారి రాగా అంటి ముట్టనట్లు వ్యవహరించడం తీవ్ర విమర్శ లతోపాటు తో పాటు దుమారం రేపింది. ఎర్రచందనం దుంగలు మాయం అవడం వ్యవహారంలో కూడా కర్త, కర్మ, క్రియ ఆ అధికారి అని అటవీ శాఖ వర్గాల్లో గుసగుసలు వినవస్తున్నాయి. వేయి రా బంధువులను తిన్న గద్ద ఒక్క గాలివానకు దెబ్బతినింది అన్న చందనంగా అధికారి పరిస్థితి తయారైనట్లు అటవీశాఖ వర్గాల్లో చర్చ మొదలైనట్లు సమాచారం. లక్షలాది రూపాయల ప్రభుత్వ సొమ్ము మాయం అవడం అందులో కొందరు అటవీశాఖ అధికారులు తో పాటు అక్కడ నుండి బదిలీపై వచ్చిన ప్రస్తుతం నంద్యాల అటవీశాఖ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న ఆ అధికారిపై అందరి చూపు పడినట్లు సమాచారం. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని బదిలీ చేస్తారా, లేక అభియోగాలు నమోదు అయిన తర్వాత అరెస్టులు ఉంటాయా అనేదానిపై అటవీ శాఖ వర్గంలో ఉత్కంఠ నెలకొన్నట్లు తెలుస్తుంది.



# మహానందిలో వీకెండ్ సందడి

మహానంది, ఏప్రిల్ 19, (రిపబ్లిక్ న్యూస్): మహానంది ఆలయంలో శనివారం వీకెండ్ సందడి నెలకొంది. ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాది సంఖ్యలో వచ్చారు. ఈ మేరకు వారు శ్రీ కామేశ్వరీ దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న కోదండ రామాలయం, వినాయక నంది, గరుడ నంది ఆలయాలను సందర్శించారు.

# ప్రపంచవ్యాప్తంగా 50 మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలు

**- ఎలక్ట్రానిక్ రసాయనాల ద్వారా శ్వాసకోశ వ్యాధులు - వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జయలక్ష్మి**







**మహానంది, ఏప్రిల్ 19,(రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సుమారు 50 మిలియన్ టన్నులు ఉన్నాయని అంచనా వేశారని, ఇవి వేగంగా పెరుగుతున్న వ్యర్థాలుగా మారాయని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి తెలిపారు. మహానంది వ్యవసాయ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ- వేస్ట్ నిర్వహణపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ఈ వేస్ట్ వ్యర్థాలైన లీడ్, మెర్క్యూరీ, క్యాడ్మియం వంటి హానికర రసాయనాలు శ్వాసకోశ, నాడీ వ్యవస్థ, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. ఈ నేపథ్యంలో రీసైక్లింగ్ పై దృష్టిపెట్టి, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కళాశాల ఓ ఎస్ ఏ డాక్టర్ ఎల్. విజయభాస్కర్ మాట్లాడుతూ ఈ-వేస్ట్ వేరుగా సేకరించి, ప్రామాణిక రీసైక్లింగ్ కేంద్రాలకు అప్పగించాల్సిన బాధ్యత మనందరిదీ అన్నారు. చెత్తలో వేసే పద్ధతులు పర్యావరణానికి హానికరం. అందుకే మన పరిసరాలను మనమే కాపాడాలి అని సూచించారు. కార్యక్రమంలో ఈ-వేస్ట్ పై అవగాహన కలిగించే పలు చిత్రాలను ప్రదర్శించారు. విద్యార్థులు అందరికి సందేశాత్మక అవగాహన కలిగేలా డిజిటల్ మరియు పోస్టర్ రూపంలో ప్రదర్శనలు నిర్వహించారు.ఫస్ట్ ఇయర్ విద్యార్థులు హాసిని, బాషా, లక్ష్మి ఈ-వెస్ట్ నిర్వహణ ప్రాముఖ్యతపై ప్రసంగించి, తమ అభిప్రాయాలను ఇతరులతో పంచుకున్నారు. %చీూూ% ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సి. శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో విద్యార్థులు "ఈ-వేస్ట్ పై స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు స్వరాజ్యలక్ష్మి, ఉమామహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో పిల్లలకు పెండ కలర్ ఇచ్చి తాను తాగి ఆత్మహత్యకు పాల్పడిన తల్లి





**వెల్దుర్తి:: ప్రతినిధి ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని ఎల్ కొట్టాల గ్రామంలో సుభాషిని అనే మహిళ రసాయన ద్రావణం తాగి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళితే వెంకటేశ్వర్లు, సుభాషిని దంపతులకు పదేళ్ల మన్యశ్రీ, ఏడేళ్ల విలక్షణ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో సుభాషిని కృత్రిమంగా ఉపయోగించే పెండ పసుపు ద్రావణాన్ని తాగి, ఇద్దరు పిల్లలకు తాపింది. ఇది గమనించిన సమీపవాసులు తల్లితోపాటు ఇద్దరు కుమార్తెలను వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అయితే తల్లి సుభాషిని ప్రాణాలు కోల్పోగా, మెరుగైన వైద్యం కోసం ఇద్దరు చిన్నారులను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# టిటిడిలో అవకతవకలపై అవసరమైతే ఎసిబి విచారణ

**టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడి**



తిరుమల,ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్) టిటిడిలో జరిగిన పలు అవకతవకలపై అవసరమైతే ఎసిబి విచారణ కోరతామని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. టిటిడి గోశాలలో ఆలిండియా గోసంరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి, టిటిడి గో సంరక్షణ పూర్వ సభ్యులు కోటి శ్రీధర్‌తో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. టిటిడి గోశాలపై కోర్టుల్లో పిల్స్ దాఖలు చేస్తామని కొంతమంది ఫోన్‌లు చేస్తున్నారని, వారిని ఒకటే కోరుతున్నానని, గత ఐదేళ్ల పాలనలో టిటిడిలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తి సహకారం అందిస్తామని చైర్మన్ తెలిపారు. గతంలో పింక్ డైమండ్ మీద కోర్టులో కేసు వేశారని, ఆ కేసు ఏమైందని ప్రశ్నించారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక టిటిడిలో ఎలాంటి అవినీతి జరుగలేదని తాను హామీ ఇస్తున్నానని చెప్పారు. టిటిడిలో గత పది నెలల్లో ఏమి జరగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు- కొంతమంది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న గ్లోబల్ ప్రచారం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదని సూచించారు. 2023-24 ఏడాదిలో అప్పట్లో టిటిడి గోసంరక్షణ సలహాదారు కోటి శ్రీధర్ చెప్పిన మాటలను చూస్తుంటే , టిటిడి గోశాలలో జరిగిన అవకతవకలపై తమకు తెలిసింది కొంతేనని, ఇంకా చాలా ఉందన్నారు. టిటిడి గోశాల గోవులను ఒంగోలులో అమ్ముకున్నట్లు- తెలుస్తోందన్నారు. గతంలో టిటిడి గోశాల సంచాలకులుగా పనిచేసిన డాక్టర్ హరినాథ్‌రెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్ లాగా భావించి భారీ అవకతవకలకు పాల్పడినట్లు- తెలుస్తోందన్నారు. అంతకుముందు గోవులకు అందుతున్న దాణా, తాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యం వంటి వాటి గురించి గోశాల ఇంఛార్జి డైరెక్టర్ శ్రీనివాసులును అడిగి చైర్మన్ తెలుసుకున్నారు. బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, శాంతా రామ్, నరేష్ కుమార్ పాల్గన్నారు.

---------

# మార్టూరులో భారీగా జిలిటెన్ స్టిక్స్ స్వాధీనం

బాపట్ల,ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్) బాపట్ల జిల్లా మార్టూరు హైవేలో భారీగా పేలుడు పదార్థాల నిల్వలను పోలీసులు గుర్తించారు. స్థానిక మండల స్థాయి వైకాపా నేతకు చెందిన పరిశ్రమ గిడ్డంగిలో వాటిని నిల్వ చేసినట్లు గుర్తించిన నిఘావిభాగం అధికారులు జిల్లా ఎస్పీకి సమాచారం ఇచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు టన్నుల కొద్దీ జిలెటెన్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వైకాపా నేతకు గ్రానైట్ ఫ్యాక్టరీలు ఉండడంతో గ్రానైట్ వ్యాపారం ముసుగులో వీటిని అక్రమ రవాణా చేస్తున్నట్లు- పోలీసులు అనుమానిస్తున్నారు. పేలుడు పదార్థాల నిల్వకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ప్రాథమికంగా నిర్ధరించారు. అయితే రహస్యంగా విచరాన చేస్తున్నట్లు సమాచారం.

# సమతుల ఆహారం..వ్యాయామం

**ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష -వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా**

హైదరాబాద్, ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్) : సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమిన కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను. నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం,




మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో




ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది' అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

# గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

**కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం -మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్**

అహ్మదాబాద్,ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్) రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

# డాక్టర్ రవికృష్ణ ను అభినందించిన దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు

**కందుకూరి వీరేశలింగం ప్రతిష్టాత్మక రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం అందుకున్న సందర్భంగా సత్కారం**



కందుకూరి రాష్ట్రస్థాయి పురస్కార గ్రహీత డాక్టర్ రవి కృష్ణను అభినందిస్తున్న నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు ఎంపీ వి రమణయ్య, సుబ్బారెడ్డి తదితరులు.

**నంద్యాల ఏప్రిల్ 19( రిపబ్లిక్ న్యూస్) :** ఏప్రిల్ 16వ తేదీ, కందుకూరి వీరేశలింగం 177 వ జయంతి, తెలుగు నాటక రంగ దినోత్సవంలో, విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల లక్ష రూపాయల పురస్కారం అందుకున్న డాక్టర్ రవి కృష్ణను శనివారం నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు ఎం.పీ.వి.రమణయ్య, సుబ్బారెడ్డి,వెంకటరావు, మధు కుమార్, అలా మధు, లయన్స్ క్లబ్ సభ్యుడు వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి మోహన్ రెడ్డి ఇంట ఘనంగా పుట్టినరోజు వేడుకలు







**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19(రిపబ్లిక్ న్యూస్)**
మాజీ ఎమ్మెల్యే కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నిజమైన సెక్యులర్ లీడర్ శ్రీ ఎస్ వి మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నగరంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వైఎస్ఆర్సిపి వివిధ విభాగా అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆయన స్వగృహానికి విచ్చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే సందర్భంలో ఆయనకు పుట్టినరోజు సందర్భంగా భారీ గజమాలతో నగరంలోని 52 వార్డులకు చెందిన నాయకులు సన్మానించారు కోడుమూరు మాజీ ఎమ్మెల్యే శ్రీ మణి గాంధీ కోడుమూరు వైఎస్ఆర్సిపి నాయకులు లాయర్ ప్రభాకర్ జిల్లాలోని ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు భారీ సంఖ్యలో హాజరై ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. స్వగృహానికి వచ్చేసిన ప్రతి నాయకుని కార్యకర్తను ఎస్వి దంపతులు పేరుపేరునా పలకరిస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. ఎస్వి మోహన్ రెడ్డి తనయుడు ఎస్ వి జనక దత్తత రెడ్డి పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడంతో ఆయన తరపున ఎస్వీ యూత్ కేక్ కట్ చేశారు.

# పులయ్య ఇంజనీరింగ్ కళాశాలలో స్వాగత .... వీడుకోలు కార్యక్రమం

**కర్నూలు,ప్రతినిధి ఏప్రిల్ 19(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు,వెంకాయపల్లి నందు ఉన్న జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో స్వాగత మరియు వీడ్కోల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శ్రీనివాసరావు విచ్చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల యొక్క నైతిక విలువలు, క్రమశిక్షణ మరియు సాంప్రదాయ పద్ధతులను కొనసాగించాలంటే స్వాగతం మరియు వీడ్కోల కార్యక్రమం ఎంతో అవసరమని తెలియజేశారు. స్వాగత కార్యక్రమంలో కొత్తగా వచ్చిన విద్యార్థులు వారి సీనియర్స్ ని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని తెలియజేశారు, కళాశాల ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలో ఉన్న సాంస్కృతిక ప్రతిభను బయట పెట్టడానికి ఇదొక వేదిక లాంటిది, విద్యార్థుల సాంస్కృతి ప్రతిభ ఆట,




పాట, మిమిక్రీ, డైలాగ్ టెల్లింగ్, మరియు పియానో ప్లేయింగ్ ఇలాంటివన్నీ మానసిక ఒత్తిడిని తగ్గిస్తూ చదువులో పురోగతిని సాధించడానికి తోడ్పడుతుందని తెలియజేశారు. ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ భవిష్యత్తులో మీరు సాధించవలసింది ఎంతో ఉందని ఆకాశమే హద్దుగా మీ లక్ష్యాన్ని సంధించాలని తెలియజేశారు. ఈ




కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు ఫ్యాకల్టీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణ





**నంద్యాల రక్రైం, ఏప్రిల్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లు సర్కిల్ ఆఫీస్ ఎస్‌డిపిఓ ఆఫీసుల నందు, హెడ్ క్వార్టర్ నందు గల జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలు, మోటర్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధ విభాగం, కాన్ఫరెన్స్ హాల్ పరిసరాలు, డిసిఆర్బి, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయం ఇలా అన్ని విభాగాల నందు గల సిబ్బంది ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.

# మహానందీశ్వరుడి సన్నిధిలో ఆళ్లగడ్డ న్యాయమూర్తి పూజలు



**మహానంది, ఏప్రిల్ 19,(రిపబ్లిక్ న్యూస్)** మహానందిశ్వర సన్నిధిలో ఆళ్ళగడ్డ జూనియర్ సివిల్ జడ్జి ఎం.ఈశ్వర వెంకట ప్రసాద్ శనివారం మహానందిలో పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరీ దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు వారికి స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు చేశారు.

# 47 వ జాతీయ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీలు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19(రిపబ్లిక్ న్యూస్)**
47వ జాతీయ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా కార్యదర్శి డాక్టర్ రుద్రారెడ్డి శనివారం తెలిపారు. జిల్లా నుంచి జగదీష్, రియాజ్, సాగర్,వి భువనేశులు ఏపీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని వెల్లడించారు. వీరు జాతీయ స్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు కోరుతూ తన ఛాంబర్ లో అభినందించారు.

# కోవెలకుంట్ల టౌన్ నందు ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ ను నిర్వహించే వారిని పట్టుకున్న కోవెలకుంట్ల పోలీసులు



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 19, (రిపబ్లిక్ న్యూస్):** కోవెలకుంట్ల టౌన్ గాంధీనగర్ కు వెళ్ళు దారిలో ఉన్న భార్గవ లాడ్జీ ప్రక్కన ఉన్న బహిరంగ ప్రదేశము నందు శనివారం ఆరు మంది వ్యక్తులు గుజరాత్ టైటాన్స్ వర్సెస్ డిల్లి కాపిటల్స్ మధ్య జరుగుతున్నఐపిఎల్ మ్యాచ్ లో బెట్టింగ్ ఆన్లైన్ నందు బెట్టింగ్ ఆడుతూ ఉండగా రాబడిన సమాచారం మేరకు ఆళ్ళగడ్డ డీఎస్పీ కే. ప్రమోద్ నేతృత్వంలో పి. హనుమంత నాయక్, సిఐ కోయలకుంట్ల, పి.మల్లికార్జున రెడ్డి, యస్ఐ కోవెలకుంట్ల, వారి సిబ్బంది మధ్యాహ్నం 03.30 గంటలకు రైడ్ చేసి క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న 06 గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి నగదు రూ. 4,10,000/- (అక్షరాల నాలుగు లక్షల పది వేల రూపాయలు) మరియు 07 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనము చేసుకోనీ కేసు నమోదు చేయడము జరిగింది. నిందితులు యాప్ ద్వారా నగదు ట్రాన్స్ఫర్ చేసినట్లు గా దర్యాప్తులో తేలింది. వీరి బ్యాంక్ అకౌంట్ లు అదే విధముగా ఎవరెవరి బ్యాంక్ అకౌంట్ లకు ట్రాన్స్ఫర్ చేసినారో వారి అకౌంట్ సీజర్ కొరకు లెటర్లు బ్యాంక్ వారికీ పంపడం జరుగుతుంది. ఇందులో పాల్గొన్న సి.ఐ., యస్.ఐ., కోవెలకుంట్ల సిబంది కి జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించడం జరిగింది.

# తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం.. కాకనూరులో విషాదం

## భార్య భర్తలు దుర్మరణం - దుర్మరణం చెందిన మరొకరికి వెలుగునివ్వనున్న భార్య భర్తలు

**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలోనీ జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం 44వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగి భార్యాభర్తలు ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ఇద్దరూ బండి ఆత్మకూరు మండలం కాకునూరు గ్రామానికి చెందినవారు కావడంతో కాకునూరు గ్రామంలో విషాదం నెలకొంది.గ్రామానికి చెందిన దేరెడ్డి పుల్లారెడ్డి,లక్ష్మీ సుబ్బమ్మలు వారి కుమారుడుతో కలిసి వారి సొంత వాహనం కారులో శుక్రవారం హైదరాబాదులో తమ బంధువుల పెళ్లికని బయలుదేరి వెళ్లారు. పెళ్లి కార్యక్రమాలు ముగించుకొని తిరిగి వస్తుండగా శనివారం తెల్లవారు జామున ఇటిక్యాల మండలం 44వ నెంబరు జాతీయ రహదారి వద్ద కారు ఎడమ పక్క టైరు పంచర్ కావడంతో కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న బస్సుకు ఢీ కొట్టినట్లుగా తెలుస్తుంది. దీంతో ముందు సీట్లో కూర్చున్న దేరెడ్డి పుల్లారెడ్డితో పాటు వెనక కూర్చున్న ఆయన భార్య లక్ష్మి సుబ్బమ్మలు అక్కడికక్కడే మృతి చెందారు. కారు నడుపుతున్న దేరెడ్డి పుల్లారెడ్డి కుమారుడు సుబ్బారెడ్డికి ఎలాంటి గాయాలు కాలేదని వారి బంధువులు తెలిపారు. అయితే అదే కారులో వెనుక సీట్లో ఇరువురి మహిళల మధ్య కూర్చున్న లక్ష్మీసబ్బమ్మ మృతి చెందగా పక్కనున్న ఇరువురి మహిళలకు ఎలాంటి ఆపద సంభవించలేదు. ఇరువురి భార్యాభర్తల శవాలను పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలైన దేరెడ్డి పుల్లారెడ్డి లక్ష్మీసుబ్బమ్మల మరణ వార్త తెలిసిన వెంటనే కాకనూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాకునూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఈ దంపతులు మంచి పేరు గడించారు. వీరి మరణ వార్త తెలిసిన వెంటనే కాకనూరు గ్రామస్తులు హుటాహుటిన కర్నూలు ప్రభుత్వ చేరుకున్నారు.మృతుల బంధువులు అమెరికాలో ఉండటంతో సోమవారం నాడు దేరెడ్డి పుల్లారెడ్డి,లక్ష్మీ సుబ్బమ్మల అంత్యక్రియలు జరిగే అవకాశం ఉంటుందని బంధువులు పేర్కొంటున్నారు.



రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన దేరెడ్డి పుల్లారెడ్డి,లక్ష్మీ సుబ్బమ్మల (ఫైల్ ఫోటో)

### భార్య భర్తలు అవయవ దానం

మృతులు ఇద్దరు దేరెడ్డి పుల్లారెడ్డి,లక్ష్మీ సుబ్బమ్మలు వారి మరణం తర్వాత వారి కళ్లను దానం చేశారు. తాము మరణించిన తర్వాత వారు అవయవ దానం చేయలని నిర్ణయించుకోవడంతో కుటుంబీకులు వారి కళ్లను కర్నూలు జనరల్ హాస్పిటల్ కి డొనేట్ చేశారు. ప్రమాద వశాత్తు మరణించిన దేరెడ్డి పుల్లారెడ్డి,లక్ష్మీ సుబ్బమ్మల ఉదారత స్వభావం కంటిచూపు కోల్పోయి చీకటి జీవితం గడుపుతున్న ఇరువురు వ్యక్తులకు వెలుగునిచ్చే అవకాశం కల్పించింది. ఇంత దుఃఖంలో కూడ వారి కుటుంబ సభ్యులు మృతులిద్దరి కళ్లను దానం చేయడం పై వారి గొప్ప మనసు పై ప్రజలు చర్చించుకుంటున్నారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

### ప్రమాద కర ప్రయాణాలు వద్దు !

రాత్రిపూట ప్రయాణాలు చేస్తూ కొందరు వ్యక్తులు అకారణంగా ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. సొంత వాహనాలు చేతిలో ఉన్నప్పటికీ త్వరగా ఇండ్లకు చేరుకోవాలన్న ఆతృతతో అతివేగంగా ప్రయాణాలు చేస్తూ మృత్యువుకు ఆహ్వానం పలుకుతున్నారు. పుల్లారెడ్డి దంపతులు ప్రయాణిస్తున్న కారు టైరు పంచర్ కావడం వల్ల ఇటిక్యాల మండలంలోని ప్రియదర్శిని హోటల్ ఎదురుగా అదుపుతప్పి ఎదురుగా వస్తున్న బస్సు కు ఢీకొనడంతో కారు బోల్తా పడింది. ఇదీ కాక చాలా మంది వాహన దారులు రాత్రీ,పగలు అనే తేడా లేకుండా జర్నీ చేయడంతో డ్రైవర్ అలిసి పోయి నిద్రమత్తులోకి వెళ్లి వాహనాలు నడపటం చేస్తుంటారు. దీనివల్ల రెప్ప పాటులో ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చాలనే ఉన్నాయి.ఇలాంటి ఘటనే ఇటీవల అన్నమయ్య జిల్లా ఒంటి మిట్ట సమీపంలో జరిగింది.ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో నంద్యాల జిల్లాలోనీ చాగలమర్రి గ్రామానికి చెందిన ధర్మరెడ్డి, బండి ఆత్మకూరు మండలం సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన లక్కబోయిన వినోద్,నంద్యాలకు చెందిన తేజ నాయుడులు అక్కడిక్కడే దుర్మరణం చెందగ మహానందిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సునీల్ నాయుడు తీవ్ర గాయాలతో కర్నూలులోని ఒక ప్రవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన మరవక ముందే తెలంగాణ రాష్ట్రంలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి దంపతులు ఇరువురు మృత్యు ఒడికి చేరడం బండి ఆత్మకూరు మండలంలో అందరిని కలిచివేస్తుంది. ఈలాంటి ఘటనలు దృష్టిలో ఉంచుకొని వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ఇదే కాకుండ రెండేళ్ల క్రితం బండి ఆత్మకూరు వెలుగోడు మండలాలకు చెందిన పలువురు ముస్లిములు రాత్రిపూట కర్ణాటక ప్రాంతంలోని గుల్బర్గా దర్గా కని వెళ్తూ మార్గమ ధ్యంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వెలుగోడు బండి ఆత్మకూరు మండలం చెందిన నలుగురు మైనార్టీ సోదరులు మృతి చెందడం జరిగింది. రాత్రిపూట ప్రయాణాలు చేస్తున్న కారణంగానే ఇలాంటి దుర్ఘటనలు సంభవిస్తున్నాయని, భవిష్యత్తులో రాత్రిపూట ప్రయాణాలకు స్వస్తి చెబితే బాగుంటుందని పలువురు చర్చించుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత అవగాహన

నంద్యాల క్రైం, ఏప్రిల్ 19, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా పోలీస్ అధికారులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ ల పరిధిలో స్కూళ్ళు, కాలేజీలలో విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్యమైన కూడళ్ళలో యువతకు, ఆటో, లారీ డ్రైవర్లకు, ప్రజలకు, ద్విచక్ర వాహన దారులకు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, పరిమితికి మించి వాహనాలలో



ప్రజలను లేదా ఇతర సరుకులను రవాణా చేయడం వంటి రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలపాలు అవ్వడమే కాకుండా చనిపోయే ప్రమాదం ఉంది. తద్వారా మీరు మీ కుటుంబం నష్టపోవడమే కాకుండా ఇతర కుటుంబాల వారిని కూడా తీరని నష్టం లోటు ఏర్పడే అవకాశం ఉంది. కావున వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు



వివరించడం జరిగింది. ముఖ్యంగా వేసవికాలంలో సెలవుల కారణంగా మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com